THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక చందారేట్లు

| | | |
|---|---|---|
| సంవత్సరానికి | రూ. | 27-00 |
| అర్ధ సంవత్సరానికి | .. | 14-00 |
| 3 నెలలకు | .. | 7-00 |
| విడికాపీ | 7 | పైసలు |
| ఆదివారం సంచిక | 10 | .. |

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

100503

సంపుటి 18 సంచిక 74 | హైదరాబాద్ 20 మార్చి, 1965 శనివారం 4 పేజీలు 7 పైసలు • స్థాపితం: 1926 రి. నెం. H 92

### లేడీ డాక్టర్లు భర్తల దగ్గరకు వెళ్లవద్దా?

(గోలకొండ పత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 19

పెళ్ళి చేసుకున్న లేడీ డాక్టర్లను భర్తల దగ్గరకు కాకుంటే మరెక్కడికి వెళ్ళమంటారండి అని శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు రాష్ట్రఅసెంబ్లీలో ముఖ్యమంత్రిని ప్రశ్నించే సరికి సభ్యులు పెద్దపెట్టున నవ్వారు. అంతకుముందు రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో లేడీ డాక్టర్ల కొరతకు కారణాలను వివరిస్తూ కొందరు విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత పెళ్ళిళ్ళు చేసుకొని భర్త దగ్గరకు కాపురానికి వెళ్ళుతున్నారని, డాక్టర్ల కొరతకు అది కూడా ఒక కారణమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించి యుండిరి. చమత్కారంగా శ్రీ తెన్నేటి వేసిన ప్రశ్నపై ముఖ్యమంత్రి తమ ఉద్దేశ్యాన్ని మరింత స్పష్టంగా వివరించయత్నిస్తుండగా స్పీకర్ ముందు అంశానికి వెళ్లారు.

# అస్సాం, పశ్చిమబెంగాల్ సరిహద్దులందు పాక్ కవ్వింపుచర్యలు

## హరిజనుల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

### రాష్ట్రఅసెంబ్లీలో సాంఘిక సంక్షేమ పద్దులపై చర్చలో శ్రీ స్వర్ణవేమయ్య విమర్శ

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 19

సాంఘిక సంక్షేమ పద్దులపై చర్చను ప్రారంభిస్తూ హరిజనుల బాగోగుల గురించి ప్రభుత్వము లోగా పట్టించుకోవటంలేదని శ్రీ స్వర్ణవేమయ్య (కాం) విమర్శించారు.

ఈ హరిజన సంక్షేమ కార్యక్రమాన్నంతటిని పక్షపాతం విశృంఖలముగా సాగిపోతున్న పరిషత్తులకు, సమితులకు అప్పగించటం చాలా ఘోరమని ఆయన అన్నారు.

హరిజనులు, గిరిజనుల పరిస్థితుల పరిశీలనకు అనేక కమిటీలు వేయుటయే గాని వారిచ్చిన రిపోర్టులను అమలు పరచకుండా బుట్టదాఖలు చేస్తున్నారని, వారి సిఫార్సులను అమలు పరిస్తే ఈవిమర్శలకు అవకాశం ఉండేదికాదని అన్నారు.

హాస్టళ్లకు కనీసం 20 లక్షలరూపాయలైనా బోర్డింగు ప్రాంతులుగా ఇస్తేనే వారికి సహాయం జరుగుతుందని అన్నారు. ఈహాస్టళ్లను గుణాత్మకంగా అభివృద్ధి అయ్యేట్లు చూడాలని కోరారు.

స్కాలరుషిప్పులు మార్చి నెల వచ్చినా ఇవ్వకపోవటము శోచనీయమన్నారు.

హరిజనుల సహాయంకోసం ఉద్దేశింపబడిన స్కీముల అమలుజరగటంలో, కేటాయింపులు ఖర్చుచేయటములో కావ్యంకలుగుతోందని విమర్శించారు. ఉదాహరణకు గిరిజనులకోసం చేయాలిసిన ఖర్చులో 80 లక్షలు ఖర్చుకాలేదని వివరించారు.

స్త్రీసంక్షేమశాఖ క్రింద పనిచేస్తున్న అనంతరక్షణగృహాలపై ఎవాల్యూయేషన్ కమిటీ ఒకరిపోర్టుఇస్తూ వాటిని సంరక్షక గృహాలనటమే పొరపాటని అన్నవిషయాన్ని ఉదహరించారు.

ప్రతి మునిసిపాలిటీ ఒక భిక్షుక గృహాన్ని నడపటం అవసరమని పేర్కొన్నారు.

పోతుల గున్నయ్య (కాం) హరిజన గిరిజన సంక్షేమశాఖను నేరుగారాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. స్కాలరుషిప్పులు కనీసము జనవరినెలలోనే ఇవ్వాలని కోరారు.

వి. రామారావు(కాం) పేద, వెనుకబడిన తరగతులపై ప్రణాళికల ప్రభావం ఎంత? వారు లాభపడినదెంత అనే విషయాలను పరిశీలనచేయటానికి ఒక సర్వే జరపాలని సూచించారు.

బడ్జెటులో హరిజనులకు 15 శాతం గిరిజనులకు 8 శాతం ఖర్చు చేయాలనే ప్రభుత్వనిర్ణయం అమలుజరుగుతుందా అని ప్రశ్నించారు. ఇది అమలు జరుగటానికి సెక్రటేరియటు మంత్రి వర్గస్థాయిలో కమిటీలు నియమించాలని కోరారు.

పి. శ్యామసుందరరావు (క) ప్రతి గ్రామంలో ప్రతి అంగుళం సేద్యము చేయబడే డెల్టా జిల్లాల్లో హరిజనులకు ఇళ్ళ స్థలాలసమస్య పరిష్కారం ప్రత్యేకంగా సమస్యలతో కూడిన విషయమని మొత్తం సమస్యా పరిష్కారానికి 5వ ప్రణాళికలో పదికోట్లరూపాయలివ్వాలని అభ్యర్థించారు.

శ్రీమతి రుక్మిణి దేవి (కాం) హరిజనుల స్థితిగతులు ఏమాత్రం చెప్పుకోదగినంతగా లేనందుకు విచారం వెలిబుచ్చారు. హరిజనుల విద్య కోసం తక్కువ కేటాయించినా, స్కాలరుషిప్పులకోసం ఎక్కువ కేటాయించినందుకు సంతృప్తి తెలిపుచూ, విద్యార్థి వేతనాలను నేరుగా ప్రతి నెలా విద్యార్థికే పంపే ఏర్పాటు చేయాలని సూచించారు

సాంఘిక సంక్షేమ శాఖను జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులనుంచి తీసివేసి నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.

కె. రాంచంద్రారెడ్డి (క) హరిజన హాస్టళ్ళపై ప్రయివేటువ్యక్తుల యాజమాన్యాన్ని తొలగించాలని సూచించారు. తెలంగాణాలోని సుగాలీలు వగైరాలను గిరిజనులుగా గుర్తించకుండా ఆంధ్రలోనే గుర్తించటం విచక్షణ అని విమర్శించారు.

శ్రీమహేంద్రనాథ(కాం) హాస్టళ్ళ కిచ్చే సబ్సిడీలో పెంచిన రెండు రూపాయలను ఈసంవత్సరంలో చివరి నాల్గు నెలలకేగాక అంతకుముందు 10 నెలలకు కూడా వర్తింపచేయాలని కోరారు. కావులు ప్రత్యేకం విషయంగా హరిజన పేటల్లో విరాళం ఇవ్వాల్సిన నిబంధనను తొలగించాలని కోరారు.

శ్రీ చావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) మాట్లాడుతూ అర్థగణాంకశాఖవారు 8 నెలలకొకసారి ప్రచురించే బులెటిన్‌ను రెగ్యులర్‌గా ప్రచురించాలని కోరారు.

ఆంధ్రుల చరిత్రకోసం కేటాయింపు చేయటం అభినందనీయమైన విషయమని అన్నారు.

మహిళా సంక్షేమశాఖకు స్త్రీనే డైరెక్టరుగా నియమించాలని ఒక ప్రభుత్వ ఆర్డరు వుండగా దానిని ఎందుకు పాటించటంలేదు. పురుషుణ్ణి ఎందుకు నియమించారని ప్రశ్నించారు.

హరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకపోతేమానె వచ్చిపోతే పాతిపెట్టడానికికూడా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించలేదా అని అడిగారు.

శ్రీ పల్లా వెంకట్రావు (కాం) హరిజనులకోసం చేసే కేటాయింపులు పెరిగినా, ఎంతవరకూ సరిపోయినవా అని అనుమానాన్ని వెలిబుచ్చారు.

శ్రీ గొట్టిముక్కల (స్వ) సాంఘిక సంక్షేమ శాఖను పరిషత్తు చేతులలో నుంచి ఎంత త్వరగా రప్పించి ప్రభుత్వము నిర్వహిస్తే వారికోసం ఖర్చు పెడుతున్న ఆకొద్ది మొత్తమైనా వారికి అందుతుంది అని అన్నారు.

ఆర్థికంగా వెనుకబడినవారికి హరిజన, గిరిజనుల వెనుకబడిన తరగతుల కిచ్చే కేటాయింపునుంచి ఖర్చుచేయటం సమంజసమా అని అడిగారు.

స్కాలర్ షిప్పులపొందే అర్హత సంపాదించుకోవటానికి పేదవారికి అవకాశము ఇవ్వాలని ఆ పేదవారంటే 125 రూపాయలు ఆదాయముకన్నా తక్కువ వుండాలనే నిర్ణయాన్ని విమర్శిస్తూ ఈ ఆదాయ పరిమితి 880 రూపాయలకు పెంచాలని కోరారు.

డి. సూరిదొర (కాం) శ్రీకాకుళంలో గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రులకు డాక్టర్లను నియమించాలని అర్థించారు. పి. బాలకృష్ణ (కాం) హరిజనులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయమై ప్రత్యేకనిబంధనని నియమించాలని కోరారు.

సమితిలో నూరు గ్రామాలుండగా సంవత్సరానికి హరిజన సంక్షేమశాఖవారు ఒకొక్కక్క విరాళమివ్వనఇస్తే ఎప్పుడుపరిష్కారమయ్యేదని అడిగారు.

శ్రీ చిత్తరి గంగిరెడ్డి (కాం) హరిజన సంక్షేమ శాఖను పరిషత్తుల్లకి అప్పచెప్పినట్లు పరిషత్తులకు సమితులకు వప్పచెప్పినందుకు విమర్శించారు. శ్రీ కె. కాంతయ్య (కాం). శ్రీ టి. కె. ఆర్. శర్మ (సం.సో) ప్రసంగించిన తర్వాతసభ రేపటికి వాయిదాపడింది.

### కేంద్ర బడ్జెట్‌పై సాధారణ చర్చ

న్యూఢిల్లీ, మార్చి 19

మార్చి 22 సోమవారంనుండి లోకసభ కేంద్ర బడ్జెట్‌పై సాధారణ చర్చను ప్రారంభిస్తుందని స్పీకర్ హనుమంతయ్య నేడు వెల్లడిచేశారు.

బిడో ఉక్కు కర్మాగారానికి సంబంధించిన బ్రిటిష్-అమెరికన్ నిపుణులబృందం ఉపనాయకుడు డా॥ బి. ఎస్. లోన్స్ ముఖ్యమంత్రి శ్రీకాసుబ్రహ్మానందరెడ్డిని కలిసినప్పటి చిత్రం.

## రూ॥ 5000 కోట్ల ఖర్చుతో పుచవర్ష రక్షణప్రణాళిక

### ఏఅవాంఛనీయ పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సైన్యాన్ని సిద్ధంగాఉంచటానికి కేంద్ర ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, మార్చి 19

చైనా-పాకిస్తాన్‌లు పెద్దయెత్తున మనదేశంపై దాడి చేయాలని ప్రయత్నిస్తున్న తరుణంలో మన రక్షణదళాలను సర్వసన్నద్ధంగా వుంచేందుకు భారతప్రభుత్వము పంచవర్ష రక్షణ ప్రణాళికను ఆచరణలోకి తెచ్చింది. ఈ ప్రణాళికకుగాను 5000 కోట్ల రూపాయలు కేటాయించింది. 1964-65 సంవత్సరంలో రక్షణశాఖలో నిన్నటి రంగాలలో జరిగిన అభివృద్ధి సంతృప్తికరంగా వుందని రక్షణశాఖ వార్షిక నివేదిక తెలుపుతూ వుంది.

తులనివేదిక వివరాలు ఇంకా ఇలా వున్నాయి:-

సైనిక దళం:

పదాతిదళంలో సైనికులను చేర్చుకునే కార్యక్రమం బాధాపు పూర్తి అయింది. సాంకేతికశాఖకు చెందిన సైనికుల సంఖ్య మాత్రము ఇంకా అంచనా ప్రకారము భర్తీకాలేదు. మొత్తము 825,000 సైనికులు అధికార్ల సంఖ్య పెరిగింది 1962 నవంబర్ నుండి 9వేలమంది అధికార్లకు ఎమర్జెన్సీ కమిషన్‌లు ఇవ్వబడ్డాయి.

ప్రతి సంవత్సరం రాలోయే రెండు మూడు సంవత్సరాల సైనిక దళాల వ్యవస్థను దృష్టియందుంచుకొని రక్షణశాఖ బలాన్ని సమీక్షించుకోవడము జరుగుతూవుంది. భవిష్యత్తులో మన సైనికదళాలు యువకులతో శారీరకంగా బలమైన వాళ్ళతో తయారవుతాయి.

శిక్షణ కార్యక్రమాల్లో చాలా మార్పులు చేయబడ్డాయి. రాత్రుల్లో మంచు, తీవ్రమైన చలిలో ఎత్తయిన పర్వత ప్రాంతాలలో శత్రువుల్ని ఎదుర్కొని పోరాడేటట్టు మన సైనికులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

నౌకాదళం:

బొంబాయిలోని మాజగాన్ రేవులో విక్రమ్ సమాచారంతో మూడు ఫ్రిగేట్స్‌ని నిర్మించటంతో మన నౌకాదళానికి చెందిన పాత నౌకలకు బదులు ఒక ఆధునిక జలాంతర్గామిని నిర్మిస్తున్నారు.

వైమానిక దళం

దేశంలోని ముఖ్య ప్రాంతాలలో అకాశంలో ప్రయోగించే ఆయుధాలకోసం స్థావరాల నిర్మాణము పూర్తి అయింది. వీటి పరిశీలనను విదేశాలనుండి దిగుమతి చేసుకోడానికి సంప్రదింపులు కూడా ముగిశాయి.

1965లో తూర్పు ఉత్తర సరిహద్దు ప్రాంతాలలో శక్తిమంతమయిన రాడార్‌ల కోసం స్థావరాల నిర్మాణం సాగుతోంది. శత్రు విమానాలను ఎదుర్కొని కూల్చివేసేందుకు రష్యా మన దేశంలో తయారయ్యే మిగ్ విమానాల సామర్థ్యంతోపాటు మూడు మిగ్ సూపర్‌సానిక్ ఫైటర్ స్క్వాడ్రన్‌ల పాత్ర సరళతరం చేస్తుంది.

సైనికదళాల అవసరాల కోసము చేసే వస్తు ఉత్పత్తిని యుద్ధ సమయములో అదనముగా 24గంటలు సాగే విధంగా ప్రస్తుతము ఉత్పత్తి కొనసాగించడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రస్తుతమున్న ఆర్డినాన్స్ ఫ్యాక్టరీలలో అధునిక యంత్రాలను సమకూర్చడానికి ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో 88 కోట్ల రూపాయల వ్యయంతో ఒక పథకాన్ని తయారు చేశారు.

### ప్రధాని శాస్త్రితో మలేషియా ఉప ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 19

మలయా ఉపప్రధాని అబ్దుల్ రజాక్ నేడు ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రిని కలిశారు. వీరు భారత ప్రధానితో ఇండోనీషియా దురాక్రమణ చర్యల వల్ల మలేషియా ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. మలేషియా ప్రధాని కుశాశాంతులను ప్రధానిశాస్త్రికి అందజేశారు.

### బోటు ప్రమాదంలో 40 మంది మృతి

సిమ్లా, మార్చి 19

బిలాస్‌పూర్ జిల్లాలో భాక్రా డామ్‌కు ఐదుమైళ్లుఎగువనపడవమునిగి నేటి ఉదయము నలుబది మంది చనిపోయారని తలచబడుతున్నది.

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ వై. ఎస్. పార్మార్ నేడు శాసనసభలో ఈ సమాచారాన్ని తెలిపారు. ఇంకా ఈ ప్రమాదం వివరాలు తెలియరాలేదు.

## రోదసి నుండి సురక్షితంగా సోవియట్ వ్యోమగాముల రాక

మాస్కో, మార్చి 19

సోవియట్ వ్యోమగాములు బెల్యేవు, లియొనోవు తమ అంతరిక్ష పరిశోధనల పూర్తిచేసుకొని సురక్షితంగా భూమి మీదికి దిగారు.

రోదసినౌక వోస్కాడ్ 2 ఈ ఇద్దరు వ్యోమగాముల తీసుకొని మాస్కో కాలమానం 12గంటల 2 నిముషాలకు (భారతకాలమానం 2గంటల 32 నిముషాలు) ఉరల్స్ పశ్చిమ భాగంలో దిగినటుల సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది. ఈ నౌక కమాండర్ బెల్యేవ్ నౌకను కిందికి దించడానికి మాన్యుయల్ కంట్రోల్స్‌ను ఉపయోగించారు. కర్నల్ బెల్యేవ్ తెప్పి వెంట్ కర్నల్ అలెక్సియొనోవ్ ఆరోగ్యవంతంగానే ఉన్నారు.

భారరహిత స్థితిలో మానవుడు అంతరిక్షంలో తిరగడం మానవ చరిత్రలోనే ఇది ప్రథమం. వోస్కాడ్ 2 ప్రయోగ పరిశోధనా ఫలితాలు త్వరలోనే రూపొందించబడుతాయి.

ఈ వ్యోమగాములు భూమిమీద దిగిన వార్తను మాస్కో రేడియో ప్రసారం చేయగానే సోవియటుసైన్సు సాధించిన ఈఅద్భుత విజయ వేడుకను జరుపుకొనేందుకు స్త్రీలు పురుషులు రెడ్ స్క్వేర్‌లో గుమికూడారు.

### నేడు, రేపు నగరంలో ప్రధాన మంత్రి కార్యక్రమ వివరాలు

హైదరాబాదు, మార్చి 19

భారత ప్రధాని గా ప్రథమ పర్యాయం నగరానికి వస్తున్న శ్రీ లాల్ బహదుర్ శాస్త్రి నగరంలో నిర్విరామంగా పాల్గొననున్న వివిధ కార్యక్రమాల వివరాలు దిగువ వివరంగా పేర్కొనడం జరిగింది:

బేగంపేట విమానాశ్రయంలో శనివారం సాయంత్రం 5-15 కు బయల్దేరి మడ్‌పోర్టుమీదుగా టెలిగ్రాఫ్ ఆఫీసు బాస్ రోడ్స్; సర్దార్ పటేల్ రోడ్, ప్లాజాటాకీస్ బాస్ రోడ్స్; హైదరాబాదు స్టేట్ బ్యాంక్ బాస్ రోడ్స్; ద్వారా వెళ్ళి కుడివైపు పుచ్చలపల్లి రాష్ట్రపతిరోడ్, టాంక్‌బండ్, సెక్రటేరియట్, ఎ. జి. ఆఫీస్ మైదరాబాద్ ద్వారా ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీకి వెళ్తారు. అక్కడినుండి 5-50 లకు బయల్దేరి రాజేంద్రనగర్ ఎగ్రికల్చరల్ యూనివర్సిటీకి వెళ్తారు. మార్గం: పైఫాబాద్, రవీంద్రభారతి, పోలీస్ కంట్రోల్ రూమ్; ఫతేమైదాన్, నిజాం కాలేజీ; మోజంజాహి మార్కెటు, గాంధీభవన్ రోడ్. 12.30 గంటలకు బయల్దేరి చాపల్ బజార్‌లోని లత్పుదౌలా రిసెర్చ్ ఇనిస్టిట్యూటుకు వెళ్తారు. 2.50 లకు రాజభవన్ నుండి రవీంద్రభారతికి బయల్దేరుతారు. 3.55 కు అల్లీనోలుకు బయలుదేరుతారు. అక్కడినుండి 5 25 గంటలకు బయల్దేరి సర్దార్ పటేల్ విగ్రహం, ఫతేమైదాన్ క్లబ్ దగ్గరనుండి నిజాం కళాశాల మైదానంలో బహిరంగసభకు బయల్దేరుతారు.

పౌరసన్మాన అనంతరం బహిరంగ సభలో ఉపన్యసించి, 7 గంటలకు బయల్దేరి బషీర్‌బాగ్ చౌరస్తా, లిబర్టీ టాకీస్, ట్యాంక్‌బండ్, లోయర్ క్లబ్, కర్వాలామైదాన్ జంక్షన్, రాష్ట్రపతి రోడ్, హైదరాబాదు స్టేటుబ్యాంక్, మడ్‌పోర్టు ద్వారా బేగంపేట విమానాశ్రయానికి వెళ్ళి వెంటనే విమానంలో ఢిల్లీ ప్రయాణమౌతారు.

## సరిహద్దుల రక్షణకు తగు జాగ్రత్తా చర్యలు

### తీసికొన్నటుల లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి స్వర్ణసింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19

కూచ్ బిహార్ జిల్లాలోగల పాకిస్థానీలంక దహగ్రామ్ పరిసర ప్రాంతంపై గత మూడురోజులనుండి పాకిస్థాన్ దళాలు భారీఎత్తున కాల్పులు జరుపుతున్నాయని నేడు లోకసభలో విదేశ వ్యవహారాలమంత్రి స్వర్ణసింగ్ తెలిపారు.

పాకిస్థాన్ సైనికులు ఫిరంగులను చేతిబాంబులను వాడుతున్నారని భారత సరిహద్దు పోలీసు ప్రతిగా కాల్పుల జరుపుతున్నదని స్వర్ణసింగ్ ప్రకటించారు. నేటి ఉదయము పశ్చిమ బెంగాల్ ఐ. జి. పి. మరియు ప్రధాన కార్యదర్శి ఈ ప్రాంతాన్ని పరిశీలించి వచ్చారు.

సభ్యులు వేసిన ప్రశ్నలకు స్వర్ణసింగ్ సమాధానమిస్తూ పాకిస్తానీ కాల్పుల నుండి మనవాళ్ళు రక్షించుకుంటున్నారని మన భూభాగపు ప్రతి అంగుళాన్ని ఇతరులకు సంక్రమించకుండా చేయడమే మన లక్ష్యమని తెలిపారు.

ఇట్టి లంకలలోనికి రాకపోకలగూర్చి ప్రభుత్వం పరస్పరం ఏర్పాటు చేసుకోదలచుకున్నదని మరో ప్రశ్నకు స్వర్ణసింగ్ సమాధానమిచ్చారు.

ఎస్. ఎం. బెనర్జీ (ఇం) అదనపు సమాచారాన్ని తీసుకొని కాల్పులపై పోరుతూ ప్రశ్నలు వేసి గోలచేస్తుండగ స్పీకర్ సభనుండి అవలికిపొమ్మని ఆదేశించారు. బెనర్జీ సభనుండి వెళ్ళిపోయిన తరువాత మనిరామ్‌ఖాగి గూడా అతన్ని అనుసరించారు. పాకిస్తాన్ ఈ కాల్పులను భారత వ్యతిరేక ప్రచారాన్ని ప్రసిడెంటు అయూబ్‌ఖాన్ పెకింగ్ వెళ్ళివచ్చిన తర్వాత ప్రారంభించినదని ఇందులో ఏదో దురుద్దేశ్యమున్నదని బాధ్‌పాయ్ పి ఎస్ పి. అన్నారు.

స్వర్ణసింగ్ కాల్పులు జరుగుతున్న ప్రాంతానికి సైన్యాన్ని తరలించాలన్న సూచనను తిరస్కరించారు. సభ్యులు వ్యక్తంచేసే ఆందోళనలో తాము భాగం పంచుకుంటున్నామని పాకిస్తాన్ పత్రికలు విదేశాంగ మంత్రి భారత ప్రభుత్వంపై అసత్యఆరోపణల చేస్తున్నారని దేశ సరిహద్దుల రక్షణకు జాగ్రత్తచర్యలను ప్రభుత్వం తీసుకొంటున్నదని తెలిపారు.

ఉభయ పాకిస్తాన్‌లలో భారతవ్యతిరేక ప్రచారం ఉధృతంగా ప్రారంభించబడినందుకు స్వర్ణసింగ్ విచారాన్ని వ్యక్తము చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పాకిస్తాన్ లంకదహగ్రామ్ భారత ఆక్రమణలో ఉన్నదనటము కేవలం దుష్ప్రచారమని పాకిస్తాన్ ప్రభుత్వం కాల్పులవంటి దురాక్రమణ చర్యల మానుకుంటుందని తాము ఆశిస్తున్నామని అన్నారు.

### అస్సాం తూర్పు పాకిస్తాన్ సరిహద్దులో

షిల్లాంగ్, మార్చి 19

అస్సాం, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులోని లాతిథిల్లా, దుమాబారి విభాగంలో గతరాత్రి నేడు గూడా తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్, ఆటోమేటిక్ ఆయుధాలు మరియు రైఫిళ్ళతో కాల్పులు జరుపుతున్నారు. నిన్నటి వరకు 5 వందల రౌండ్లను పాకిస్తాన్ సైనికులు కాల్చారు. భారత భద్రతాదళాలు ఎదురు కాల్పుల జరుపుతున్నాయి. ఈ విభాగంలో పాకిస్తాన్ రైఫిల్స్ కాల్పులు జరుపుతూ ఉండటం నేటికి ఆరవ రోజు.

### పోలీస్ కంట్రోల్ రూమ్; ఫతేమైదాన్ పెవెలియన్, సుందర్ సినిమా, సైదరాబాదు స్టేట్ బ్యాంక్ అబిడ్ రోడ్, నిజాంపాహిరోడ్, సిద్దిఅంబర్ బజార్, అప్జల్‌గంజ్; నయాపూల్; హైకోర్టు ముసీలింజంగ్‌పూల్ బ్రాస్ రోడ్స్; పెట్లాబురుజ్, పెరేడ్ గ్రౌండ్స్; బహద్దుర్‌పురారోడ్, షంషాబాద్ రోడ్, తిరిగి యిదే మార్గానవచ్చి రాజభవన్ చేరుకుంటారు. 8.05 లకు రాజభవన్ నుండి బయల్దేరి ముఖ్యమంత్రి అధికార నివాసం ఫేర్‌లాన్స్‌కు వస్తారు.

21 వ తేదీ ఉదయం 8.50 గంటలకు రాజభవన్ నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌కు బయల్దేరుతారు. మార్గం; కైరతాబాదు రవీంద్రభారతి; పోలీసు కంట్రోల్ రూమ్ ఫతేమైదాన్, నిజాం కాలేజీ; మోజంజాహి మార్కెటు, గాంధీభవన్ రోడ్. 12.30 గంటలకు బయల్దేరి చాపల్ బజార్‌లోని లత్పుదౌలా రిసెర్చ్ ఇనిస్టిట్యూటుకు వెళ్తారు. 2.50 లకు రాజభవన్ నుండి రవీంద్రభారతికి బయల్దేరుతారు. 3.55 కు అల్లీనోలుకు బయలుదేరుతారు. అక్కడినుండి 5 25 గంటలకు బయల్దేరి సర్దార్ పటేల్ విగ్రహం, ఫతేమైదాన్ క్లబ్ దగ్గరనుండి నిజాం కళాశాల మైదానంలో బహిరంగసభకు బయల్దేరుతారు.

పౌరసన్మాన అనంతరం బహిరంగ సభలో ఉపన్యసించి, 7 గంటలకు బయల్దేరి బషీర్‌బాగ్ చౌరస్తా, లిబర్టీ టాకీస్, ట్యాంక్‌బండ్, లోయర్ క్లబ్, కర్వాలామైదాన్ జంక్షన్, రాష్ట్రపతి రోడ్, హైదరాబాదు స్టేటుబ్యాంక్, మడ్‌పోర్టు ద్వారా బేగంపేట విమానాశ్రయానికి వెళ్ళి వెంటనే విమానంలో ఢిల్లీ ప్రయాణమౌతారు.

పశ్చిమ పాకిస్థాన్‌లోని కూచ్ బిహార్ ప్రాంతములో మరి రెండుచోట్ల పాకిస్థాన్ దళాలు నేడు మెషీన్ గన్‌లు ఫిరంగులు చేతిబాంబులతో దాడిని ప్రారంభించాయి.

తీస్తాపోయాస్తి వద్ద పాక్ కాల్పుల వల్ల ఇద్దరు భారత సాయుధ పోలీసులు గాయపడినారు.

సాయుధ పాకిస్థానీలు భారత గ్రామాలలో ప్రవేశించి పౌరులపయి దాడిచేస్తున్నారని గోల్పారాలో ప్రవేశించి పెక్కు ఇండ్లకు నిప్పంటించగా భారత సరిహద్దు పోలీసు కాల్పులు జరిపి వారిని వెనక్కాడినదని తెలుస్తున్నది. తూర్పు పాకిస్తాన్‌లోని రంగపూర్ జిల్లా సరిహద్దు వరకు ప్రత్యేక రైళ్ళలో పెద్దపెట్టున సాయుధ దళాలను పాక్ అధికారులు తెప్పించారు

గతరాత్రి నేటి ఉదయం గూడా కూచ్‌బిహార్ జిల్లాలోని మెక్లిగంజ్ ప్రాంతంపై తూర్పుపాకిస్తాన్ రైఫిల్స్ దళం సైనికులు కాల్పులు సాగిస్తూనే ఉన్నారని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సమాచారం అందినది.

ఈకాల్పులవల్ల భారత సైనికులకు ఎట్టినష్టం కలుగలేదు. సరిహద్దుపోలీసు అగ్రశ్రేణిమాత్రం పాకిస్తానీ ఫిరంగి కాల్పులవల్ల ధ్వంసమైనది. తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్‌కు అండగా పాకిస్తాన్ సైనికులు నియోగించబడినారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆర్. గుప్తా పోలీస్ ఇనస్పెక్టర్ జనరల్ యు. ముఖర్జీతో నేటి ఉదయం మెఖలిగంజ్ ప్రాంతానికి విమానంపై వెళ్ళి పరిశీలించివచ్చారు. ప్రస్తుత పరిస్థితిని చర్చించడానికై ఉన్నతస్థాయి సమావేశం జరుగాలన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ప్రతిపాదనకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం నుండి ఇంకా ఎట్టి సమాధానం లభించలేదు. గడచిన నాల్గు అయిదు రోజుల నుండి పాకిస్తాన్ జరుపుతున్న ఈ ఉద్ధృతమైన కాల్పులకు కారణమేమిటో పశ్చిమబెంగాల్ అధికారులకు తెలియరాలేదు.

### నల్గురు పాకిస్తానీల వధ

కాశ్మీర్ సరిహద్దులో

జమ్మూ, మార్చి 19

కాశ్మీర్ సరిహద్దులోని నౌషేరా విభాగం వద్ద భారత సరిహద్దు గస్తీ దళం సాయుధ పాకిస్తానీల తరిమివేయడానికై జరిపిన కాల్పులలోకు నల్గురు పాకిస్తానీలు చనిపోయారు, మరో 9 మందికి గాయాలుతగిలినవి. మొత్తం 50 మంది సాయుధ పాకిస్తానీలు భారత భూ భాగంలోకి చొచ్చుకొని వచ్చి భారత గస్తీదళంపై దాడిచేయ ప్రయత్నించారట. భారత సైనికులవయిపు ఎట్టినష్టం కలుగలేదు. ఆటోమేటిక్ ఆయుధాలతో పాకిస్తానీలు 5 వేల రౌండ్లు కాల్చారు.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

గుల్బర్గాలో హజ్రత్ ఖాజా బందే నవాజ్ ఉర్సుకు హాజరయ్యే వారికి తగిన ప్రయాణపు ప్రత్యేక రైలు గుల్బర్గాలో ఇదివరలో పత్రికలలో ప్రకటించిన 20-3-66 తేది రాత్రి 21-0 గం॥ బయలుదేరును.

మీరు బలహీనత కల్గి యున్నారా?

బలము ఉత్సాహము యౌవ్వనము పొందుటకు గాని, స్త్రీ పురుష సంబంధ రహస్య సుఖసంకట వ్యాధుల నివారణ కొరకు గానీ మీరు స్వయంగా వెంటనే డా॥ రాజ్‌పుత్ (గవర్నమెంట్ రిజిస్టర్డు)గారిని ఉ॥ 9-00 గం. మొ॥ 1 దరకు, సా॥ 5 మొ॥ 9 గం. వరకు సంప్రదించండి.

జగజీత్ డిస్పెన్సరీ

న్యూ ఆగాపురరోడ్,
వాసవల్లి, హైద్రాబాద్.

ఒక క్షణం చూడండి!

వివిధ మోడల్స్, మోటార్ కార్లు, మోటార్ సైకిల్స్, ఆటోలు, లోడింగ్ క్యారియర్స్ అమ్మకానికి, కొనుటకు ఉత్తమ కేంద్రం.

ప్యారమౌంట్ సర్వీస్ సెంటర్

(ఆటో ఏజంట్స్ అండ్ ఆక్షనీర్స్)

దారూషఫా, ఎబాదత్‌ఖానాయ్, హుస్సేనీవర్డ, హైద్రాబాద్-24.
ఫోన్: 46886.

నోటు: ఆదివారం కూడా ఆఫీసు తెరచియుండును.

వేసవిలో శాస్త్రవిజ్ఞానం పై పునశ్చరణ ప్రసంగాలు

రాష్ట్ర సైన్స్ అకాడమి నూత్న కార్యక్రమం

హైద్రాబాదు, మార్చి 19

ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమి అధ్యక్షులు శ్రీ యం. ఆర్. అప్పారావు అధ్యక్షతన హైద్రాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధక లేబరేటరీలో అకాడమీ సర్వసభ్యసమావేశం ఈనెల శెలవారంలో జరిగింది.

ఈ సమావేశంలో 1965-66లోని అకాడమీ కార్యక్రమాలను సమీక్షించారు. 1966-67 లో ఆవరించడానికయి రూపొందించిన కార్యక్రమాన్ని అంగీకరించారు కూడా శాస్త్రవిజ్ఞానానికి సంబంధించిన వివిధ శాఖలను గురించి, వాటి అవసరాలను గురించి ఉన్నత పాఠశాలానంతర విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో పునశ్చరణ ప్రసంగాలను ఏర్పాటు చేయడానికి నూతనముగా తలపెట్టబడింది. నుట్టి వర్సస్ లేదా పి. యు. సి. పరీక్షలకు హాజరయిన ఉన్నత పాఠశాల విద్యార్థుల నిమిత్తం మూడు విశ్వవిద్యాలయాలలో మే వేసవిలో ప్రసంగాలను యీ కార్యక్రమం క్రింద ఏర్పాటు చేస్తారు.

మాధ్యమిక పాఠశాల స్థాయిలో సైన్సు ఉపాధ్యాయులనిమిత్తం ఒక వేసవి పాఠశాలను యేర్పాటుచేయడానికి కూడా సర్వసభ్య సంఘం అంగీకరించింది.

హైద్రాబాదు, వాల్తేరు, తిరుపతి, గుంటూరు, విజయవాడ, వరంగల్లు మొదలయిన కొన్ని కేంద్రాలలో 'సైన్స్ కార్నివాల్' జరుపబడుతుంది సమూనాలపోటీలలో గెలిచిన వారికి బహుమతులుకూడా ఇవ్వడానికి అకాడమీ నిశ్చయించింది.

ఖగోళశాస్త్రాన్ని గూర్చి ప్రజలలో అధికంగా వ్యాప్తిచేయడానికి ఇటీవలే 'నైట్ పహాడీ' మీద యేర్పాటు చేసిన దూరదర్శిని యంత్రాన్ని ఉపయోగిస్తూ ప్రసంగాలు ఏర్పాటు చేయదలిచారు.

అకాడమీ యీ దిగువ పేర్కొన్న మరికొంతమందిని కూడా సభ్యులుగా చేర్చుకుంది.

డా॥ డి. వి. సుబ్బారెడ్డి హైద్రాబాదు, ప్రొఫెసర్ బి. రామచంద్రరావు వాల్తేరు, డా॥ కుమారి హెచ్. యం. లాజరస్ విశాఖపట్నం, డా॥ రామన్న లింగాయి, డా॥ యం. బి. నాయుడు, హైద్రాబాదు, డా॥ ఎం. యస్. అయ్యంగార్ బోరబండ, దిల్టర్ హుస్సేన్ హైద్రాబాదు, శ్రీ జి ఎస్. రౌదరి, ఒరిస్సా డా॥ కె. టి అచ్చయ్య హైద్రాబాదు, డా॥ యం. నరసింగరావు ఖర్గపూర్, డా॥ యన్. మెథి ఆలి ఖారంగాబాదు, డా॥ సి. యస్. వెంకటాచలం హైద్రాబాదు, డా॥ పి. వి. ఆర్. మూర్తి, అనంతపురం, ప్రొఫెసర్ ఎ. పాలయ వరంగల్లు, ప్రొఫెసర్ సి. యస్. విశ్వముత్తు వాల్తేరు డా॥ ఆర్. వి. కరండికర్ హైద్రాబాదు, డా॥ యస్. రాఘవేందరావు. హైద్రాబాదు.



చాంద్రమాన సంవత్సర ఫాల్గున కృష్ణ తదియ ప 12-59 స్వాతి రా 8-32 ఉ ప 8-48 మొ: 10-26 వరకు మేషాయన గోరవి. (శాలివాహన శకము: 29-12-1888) 20-3-1966 శనివారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

20-3-1966

శని వారము


## విదేశీ సహాయము

—౦౦—

భారతదేశపు అభివృద్ధి ప్రణాళికలకు ఆర్థిక సహాయము చేయుచున్న అంతర్జాతీయ సమితి (ఇంటర్నేషనల్ కాన్సార్టియమ్) సమావేశము యిటీవల రెండురోజులపాటు పారిస్‌లో జరిగినది. భారతదేశపు పంచవర్ష ప్రణాళికలకు భారీ యెత్తున ఆర్థిక సహాయము చేయుచున్న యీ అంతర్జాతీయ కాన్సార్టియమ్‌లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, ఆస్ట్రియా, బెల్జియం, హాలండ్, ఇటలీ, జపాన్ దేశాలు సభ్యత్వమును కలిగియున్నవి; ఆసియాకు చెందిన జపాన్‌ను, అమెరికా ఖండానికి చెందిన అమెరికా సంయుక్త రాష్ట్రాలను, కెనడాను మినహాయించితే యీ కాన్సార్టియమ్‌లో సభ్యత్వము కలిగియున్న పదిదేశాలలో యేడుదేశాలు యూరప్ ఖండానికి చెందినవని చెప్పవలెను. మొన్న పారిస్‌లో జరిగిన యీ అంతర్జాతీయ కాన్సార్టియమ్ సమావేశములో ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థల ప్రతినిధులుగూడ పాల్గొనినారు. భారతదేశపు ప్రణాళికలకు యీ కాన్సార్టియమ్ చేయుచున్న ఆర్థిక సహాయమును నూటికి యిరువది వంతులు హెచ్చించవలెనని చేసిన ఒక ప్రతిపాదన మొన్నటి పారిస్ సమావేశములో చర్చించబడినట్లును, యీ ప్రతిపాదనమీద వివరమైన చర్చ తిరిగి ఏప్రిల్ నెలలో వాషింగ్టన్‌లో యేర్పాటు చేయబడుచున్న సమావేశములో జరుగనున్నట్లును తెలియుచున్నది.

ఇంతవరకు యీ పదిదేశాల అంతర్జాతీయ కాన్సార్టియమ్ మనకు చాల పెద్దయెత్తున ఆర్థిక సహాయము చేసినది; తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాల కాలములో అంతర్జాతీయ కాన్సార్టియమ్‌నుండి మనకు నాలుగు వేల నాలుగు నూర్ల కలలైన అయిదు మిలియన్ డాలర్ల సహాయము లభించినది. తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరి సంవత్సరపు పథకాలకొరకు, నాలుగవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభముకొరకు భారతదేశము యిరువది శాతము యెక్కువ సహాయమును కాన్సార్టియమ్ నుండి కోరుచున్నది. దాదాపుగా భారతదేశము కోరినంత సహాయము అంతర్జాతీయ కాన్సార్టియమ్‌నుండి దొరుకగలదని విశ్వసించవచ్చును. పదిదేశాల కాన్సార్టియమ్‌కన్న గూడ అమెరికానుండి మనకు యెక్కువ ఆర్థిక, సాంకేతిక సహాయము లభించుచున్నది; అమెరికాలోని కొన్ని వర్గాలు మొండి వైఖరిని అవలంబించకపోయినచో మనకు అమెరికా నుండి ఆర్థిక సహాయము యింకను యెక్కువగా లభించి యుండెడిది.

కీర్తిశేషులయిన మిస్టర్ కెన్నెడీ అధ్యక్షులుగా ఉండిన కాలములో సెనెట్, కాంగ్రెసులలోని కొన్ని బలమైన వర్గాలు వ్యతిరేకించినందువలన అమెరికా ప్రభుత్వము మన బొకారో ఉక్కు కర్మాగారానికి సహాయము చేయలేకపోయినది. అంతే యిప్పుడు అధ్యక్షుడు మిస్టర్ జాన్సన్‌తోపాటుగా అమెరికా సెనెటు, కాంగ్రెసు గూడ మనకు సుముఖముగా నున్నవి; ప్రత్యేకించి సెనెటు విదేశ వ్యవహారాల కమిటీ అధ్యక్షుడు మిస్టర్ ఫుల్‌బ్రైట్ మనదేశానికి ఆర్థిక సహాయము చేయడము విషయములో చాల సుముఖముగాను ప్రోత్సాహకరముగాను మాట్లాడుచున్నట్లు స్పష్టమగుచున్నది. విదేశాలకు అమెరికా ఆర్థిక సహాయము చేసెడి విధానములో మిస్టర్ ఫుల్‌బ్రైట్ కోరుచున్న మార్పులు సమంజసముగాను, సంతృప్తికరముగాను ఉన్నవి. సంవత్సరానికొకసారి సహాయమును గురించి నిర్ణయాలు చేయడముకన్న ఒకేసారి రెండు సంవత్సరాల కాలానికి సహాయమును ప్రకటించవలెనని మిస్టర్ ఫుల్‌బ్రైట్ సూచించినాడు. ప్రత్యేకించి భారతదేశానికి సోవియటు యూనియన్‌తో కలిసి సంయుక్తముగా సహాయము చేయవలెనని మిస్టర్ ఫుల్‌బ్రైట్ అభిప్రాయము. మొత్తానికి మన నాలుగవ పంచవర్ష ప్రణాళికకు అమెరికానుండి, కాన్సార్టియమ్‌నుండి యెట్టి అవరోధాలు లేకుండా ఆర్థిక, సాంకేతిక సహాయము దొరుకడము చాల ముఖ్యము; యీ దేశాల నుండి మనకు నిరాటంకముగా ఆర్థిక సహాయము దొరుకగలదనే ఆశించుచున్నాము.

—

## "శాంతిపరిరక్షణకు ఇండోనీషియా దురాక్రమణ మానాలి"

మలేసియా ఉపప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19

మలేసియాకు వ్యతిరేకంగా ఇండోనీషియా తన దురాక్రమణను ఆపివేతప్ప, శాంతిపరిరక్షణ అవకాశాలు లేవని మలేసియా ఉపప్రధాని శ్రీ టుంక్ అబ్దుల్ రజాక్ నిన్న రాత్రి యిక్కడ ప్రకటించారు.

మూడురోజులు భారతదేశములో పర్యటించేందుకు ఇక్కడకువచ్చిన శ్రీ రజాక్ పాలంవిమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ వివిధ దేశాల మధ్య ఏ అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ ఒకదేశంమీదికి మరొకదేశం దాడి చేయడం మరొకదేశానికి లేదని అన్నారు. విదేశాంగశాఖామంత్రి శ్రీ స్వరణ్ సింగ్ మలేసియా ఉపప్రధానికి విమానాశ్రయములో స్వాగతముచెప్పారు. భారతదేశంతోపాటు ఈ యన మరికొన్ని ఆఫ్రికా, ఆసియా దేశాలలో పర్యటించనున్నారు. ఆగ్నేయాసియాలో ఇండోనీషియా దురాక్రమణ మాత్రమే ఇప్పుడు ఉన్నటువంటి పెద్దదని ఆయన అన్నారు.

—

## ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ అసౌకర్యాలు

62--63 నివేదికలో వెల్లడి

హైద్రాబాద్, మార్చి 19

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో ఒక అద్దెభవనంలోనే కొనసాగుతున్నది. ఎంతో గందరగోళం, గడబిడ ఉండే స్థలంలో ఈకార్యాలయం ఉండడాన్ని గురించి సర్వీసుకమిషన్ అధికారులు ప్రభుత్వానికి ఎన్నిసార్లో చెప్పుకున్నారట కూడా.

పైగా నిబ్బందికి, రికార్డులకు ఈ కార్యాలయ భవనం సరిపోవడంలేదని కూడా 62-63 కమిషన్ నివేదికలో తెలుపబడింది.

కమిషన్‌కు సరైనవసతిగల మందిరమైనా లేదనీ, కాగా ఇతరశాఖ అనేకచోట్ల పరీక్షలు నిర్వహించాల్సి వస్తున్నదని ఆ నివేదికలో తెలిపారు.

నేడే నిషేధిత రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించబడింది.

## ఋషికేశ ఆంధ్రాశ్రమం

స్వామి సచ్చిదానందసరస్వతి విజ్ఞప్తి

హైద్రాబాదు, మార్చి 19

ఋషికేశంలోని ఆంధ్రాశ్రమ స్థాపకులు స్వామిసచ్చిదానందసరస్వతి ఇలా విజ్ఞప్తిచేస్తున్నారు.

"యాత్రికుల సౌకర్యార్థం రు. 12 లక్షలఖర్చుతో ఋషికేశంలో ఆంధ్రాశ్రమం 1942 లో స్థాపించబడినది. ఇందుకు స్వర్గీయ టంగుటూరి ప్రకాశం గారిచ్చిన ఏకరూప్య విరాళంతో ప్రారంభమై ఇతరులిచ్చిన భూరి విరాళాలు మిళితమై తోడ్పడ్డాయి.

ఈ ఆశ్రమ ఆవరణలోనే శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ లక్ష్మీనారాయణుల ఆలయం, శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయం, శ్రీ చంద్రమౌళీశ్వరాలయం, నవగ్రహమండపం, గోపురం నిర్మించాలని సంకల్పించబడినది.

ఇప్పటివరకు 18 వేల రూపాయల ఖర్చుతో విగ్రహాలు చేయించబడ్డాయి. పునాదిపనులు కూడా 75 వేల రూపాయల ఖర్చుతో పూర్తిచేయబడినవి. ఆలయం నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఖర్చుకాగలవని అంచనా.

ఈ సందర్భమున ఇవ్వబడే విరాళాలకు ఆదాయపు పన్ను కూడా ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా మినహాయించబడినది. ఇంతవరకు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు (విజయవాడ) రూ. 8500, శ్రీమతి కర్రిబుచ్చి నీలాయమ్మ రూ. 6000, శ్రీ పులవర్తి సుబ్బారావు (ఆకీవీడు) రూ. 4,100, శ్రీమతి గోకరాజు సత్యవతమ్మ (ఆకీవీడు) రూ. 3500, శ్రీ పలుకూరి జగన్నాథం(విజయనగరం) రు. 3500, శ్రీ విజపు సోమేశ్వరరావు (చోడవరం) రూ. 1,750, శ్రీ ఎం మల్లయ్య (వరంగల్) రూ. 3,500, శ్రీ చంద్రుడు చిదంబరేశ్వరయ్య (వేలంగి) రూ. 3,500 విరాళాలిచ్చారు. ఇదే విధముగా ఆంధ్రప్రజలందరూ ఈ ప్రజాహిత కార్యానికై ధన సహాయము చేయాలని అభ్యర్థన.

విరాళాలు ఈ క్రింది అడ్రసుకు పంపవలెను. స్వామి సచ్చిదానందసరస్వతి, ఆంధ్రాశ్రమము, హృషీకేశ్ పోస్టు, దెహరాడూన్ జిల్లా, ఉత్తర ప్రదేశ్.

—

## చైనా ఫిలింలపట్ల తూర్పు బెంగాల్ పత్రికల ప్రశంస

"మహానగర్" పట్ల ప్రజాభిరుచి వ్యక్తమైన సంఘటన

ఢాకా, మార్చి 19

నిన్న ఇక్కడ ఒక ఫామ్‌బుల్ థియేటర్‌లో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ప్రారంభమైంది. ఇందులో ప్రదర్శించబడుతుందన్న ఒక భారతీయ ఫిలింకొరకు టికెట్లు ఇవ్వడానికి నిరాకరించబడగా ఫిలింప్రేమికులు ఉద్రిక్తులై రాళ్ళురువ్వి కొంత ఆస్తి ధ్వంసం చేశారు. భారతీయ ఫిలిం తొలిరోజునే ప్రదర్శిస్తారనుకొన్నారు. కాని ఆఫిలిం ఉత్సవం ఆఖరుకు ప్రదర్శిస్తానని రెండు దినాలు ముందుగామాత్రమే అడ్వాన్సు బుకింగ్ ఉంటుందని తెలియజేయడంతో క్యూలోఉన్నవారు ఉద్రిక్తులైనారు.

భారతీయఫిలిం బెంగాలీచిత్రము "మహానగర్." క్రిందటేడు బెర్లిన్ ఫిలిం ఫెస్టివల్‌లో ఈ చిత్రానికి ఉత్తమ బహుమతి లభించింది. దీని దర్శకుడు అంతర్జాతీయ ఖ్యాతివహించిన శ్రీ సత్యజిత్ రే.

ఈ సంఘటనపై ఒక స్థానికపత్రిక వ్యాఖ్యానిస్తూ బెంగాలీచిత్రముపట్ల ఎంత ప్రజాభిరుచిఉందో వెల్లడి అవుతున్నదని వ్రాసింది.

అధికారపక్షపు వార్తాపత్రికలు మాత్రము కొన్ని దైనందినశాలను మెచ్చుకుంటూ వ్రాశాయి. 'మహానగర్' కూడా ప్రదర్శింపబడుతుందనిమాత్రం ఆ పత్రికలు ప్రస్తావించాయి.

—

## అయూబ్ చైనా పర్యటన అనంతర ప్రకటన

భద్రతా సంఘానికి భారత ప్రభుత్వ నిరసన

న్యూఢిల్లీ, మార్చి 19

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ చైనా పర్యటనముగించుకున్న అనంతరం విడుదలైన సంయుక్త ప్రకటనపట్ల తమ నిరసనను భారత ప్రభుత్వము ఐక్యరాజ్య సమితి భద్రతా సంఘానికి తెలియజేసింది.

ఆ సంయుక్త ప్రకటనలో జమ్మూ-కాశ్మీర్ సరిహద్దులకు సంబంధించిన చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం విషయంఉంది. అందుకు సంబంధించి భారత ప్రభుత్వం తన నిరసనను భద్రతా సంఘానికి తెలియజేసింది.

సమితిలోని భారత శాశ్వతప్రతినిధి శ్రీ బి. ఎన్. చక్రవర్తి నిరసన పత్రాన్ని అందజేశారు.

## నేతాజీ ఇంకా సజీవుడేను

బయటికి రావడానికి షరతులు

ప్రభుత్వానికి ఫార్వర్డు బ్లాకు నాయకుని సవాలు

మద్రాసు, మార్చి 19

నేతాజీసుభాస్ చంద్రబోస్ ఇంకా సజీవుడుగానే వున్నారని ఫార్వర్డు బ్లాకు ప్రముఖ నాయకుడు, మద్రాస్ శాసనసభ సభ్యుడు శ్రీ పి. కె. మూకయ్య థేవార్ ఈనాటికీ చెబుతున్నారు.

అఖిల భారత ఫార్వర్డు బ్లాకు కేంద్రీయ కమిటీ సభ్యుడుకూడా అయిన శ్రీ థేవార్ ఒకప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ నేతాజీ బ్రతికి వున్నాడనేందుకు తగిన ఆధారాలు తమ పార్టీవద్ద వున్నాయని, ఆయన చనిపోయారనే వాదం అబద్ధం అనీ ఆయన నొక్కివక్కాణిస్తున్నారు.

శ్రీ థేవార్ తన కథనాన్ని బలపర్చడానికి యింకా ఇలా అన్నారు. "ఇన్నిరోజులనుండి భారత ప్రభుత్వము నేతాజీ జన్మదినోత్సవాన్ని అట్టహాసంగా జరిపిస్తూ వచ్చింది. కాని ఇటీవలే దేశంలోని పాఠశాలలన్నింటిలో జన్మదినోత్సవాన్ని జరుపవలసిందని కేంద్రం ఆదేశించింది. ఈ రకంగా దేశములో ప్రభుత్వము సుభాస్‌బాబు గురించి వాస్తవాన్ని బహిర్గత పరచకుండా ఇలాంటి ఆదేశాల నివ్వడంలో ఏదో అంతరార్థం వుంది? శ్రీ నెహ్రూ తమ జీవితకాలములో నేతాజీఅన్నకుమారుడగు శ్రీ అమర్‌నాథ్ బోస్‌కి ఒక లేఖ వ్రాస్తూ నేతాజీ ఎక్కడువున్నాడో తెలుసుకొనేందుకు రెండో దర్యాప్తు కమీషన్ నియమిస్తానన్నారు. షానవాజ్‌ఖాన్ అధ్యక్షతన విచారణ జరిపిన మొదటి కమిటీలో సభ్యులయిన నేతాజీ మరోసోదరుడు శ్రీ సురేశ్ చంద్రబోస్ కూడా నేతాజీ సజీవుడనే నమ్ముతున్నారు".

శ్రీ మూకయ్య థేవార్ ఈ విషయములో ప్రభుత్వం వెంటనే రెండో విచారణ కమిటీ నియమించాలని డిమాండ్ చేశారు. 'నేతాజీ యుద్ధనేరస్థుడు' కాదని భారత ప్రభుత్వము స్పష్టముగా ప్రకటించాలి. తన అజ్ఞాతవాసంనుండి బెలుపలికివచ్చాక సుభాస్‌బాబుపై ప్రభుత్వము ఏలాటి చర్య తీసుకోదని పార్లమెంటులో ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి హామీఇవ్వాలి.

ఈ షరతులన్నింటిని ప్రభుత్వము అంగీకరిస్తే నేతాజీ అజ్ఞాతవాసము నుండి బయటికివచ్చి ప్రజలకు దర్శనమిస్తారు" అని శ్రీ థేవార్ ప్రకటించారు. (యు. పి. ఎస్.)

—

## మార్చి 27 న 'కాల్ అటెన్షన్ డే'

హైద్రాబాద్, మార్చి 19

రోజురోజుకి విపరీతంగా నిత్యావసరాల ధరలు పెరిగిపోతూ వుండడంవల్ల రాష్ట్ర ఉద్యోగస్తుల జీతాలలో డి.ఎ. వృద్ధిచేసే అవసరాన్ని ప్రభుత్వంగుర్తించాలని మద్రాస్, మైసూర్ ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఆ ప్రభుత్వాలు ఇచ్చిన సౌకర్యాలను ఆంధ్ర ప్రభుత్వం కూడ అమలుజరిపే లేవాలని మార్చి 27న రాష్ట్ర ఉద్యోగస్తుల ఉమ్మడిచర్య కౌన్సిల్ 'కాల్ అటెన్షన్ డే' జరపడానికి నిశ్చయించింది.

ఈ కౌన్సిల్ కన్వీనర్ శ్రీ ఆనంద రావుతోటా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వము నాలుగో ఆర్థిక కమీషన్ నివేదికను విడుదలచేస్తున్న తరుణంలో మైసూర్, మద్రాస్ రాష్ట్రాలు దాన్ కమిషన్ చేసిన సిఫారసులను అతుకరాలా తమ ఉద్యోగస్తులకు వర్తింప చేస్తున్నప్పుడు ఆంధ్ర ప్రభుత్వం మౌనం వహించడం ఆశ్చర్యముగా వుందని అందువల్లే జాయింట్ కౌన్సిల్ ఈ 'కాల్ అటెన్షన్ డే' జరుపవలసినదని నిశ్చయించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. వోల మూకఉమ్మడి ప్రదర్శన, జిల్లా, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యాలయాల ఎదుట సమితులకు చెందిన ఉపాధ్యాయులు, నాలుగో తరగతి ఉద్యోగస్తుల ప్రదర్శన, జుడీషియల్ కమీషన్ విస్తరణ విషయం సికింద్రాబాదు-హైద్రాబాదు కంటోన్మెంట్ ఉద్యోగస్తులకుకూడ డిసిటీ అలవెన్సు లివ్వాలని ఈ కౌన్సిల్ కోరుతుంది.

—

## తెలంగాణ హరిజన విద్యార్థుల సంక్షేమ కృషి

శ్రీ హయగ్రీవాచారి హామీ

హైద్రాబాదు, మార్చి 19

తెలంగాణలోని హరిజన యింకా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల సంక్షేమానికి, ప్రగతికి ఇతోధికముగా కృషిజరుగుతూ వుండగలదని ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కమిటీ చైర్మన్ శ్రీ టి. హయగ్రీవాచారి హామీ ఇచ్చారు.

మొన్న మంగళవారంనాడు గాంధీ భవన్‌లో జరిగిన షెడ్యూలు కులాలు, నిమ్నజాతుల, వెనుకబడిన తరగతుల సమావేశానికి శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

ఈ కులాల వివిధ సమస్యలను ముఖ్యంగా హాస్టళ్ళ భవిష్యత్తుపై ఈ సమావేశం చర్చించింది.

సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి టి.యన్. సదాలక్ష్మి, ఎమ్.ఎల్.ఎ. శ్రీ కె. వెంకటరావు కూడా ప్రసంగించారు.

ఆహ్వాన సంఘం చైర్మన్ శ్రీ కె. శాంతయ్య (ఎం.ఎల్.ఎ.) ఆహ్వానోపన్యాసం ఇచ్చారు.

విద్యార్థుల హాస్టళ్ళకు ప్రయివేటు మేనేజ్‌మెంటు కొనసాగడమే మంచిదని సమావేశం ఒక తీర్మానం చేసింది.

# భారత దేశంలో ఆహారపు అలవాట్లు విస్తృత పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 19

భారతీయుల దైనందిన ఆహారంలో ప్రధానభాగం కాయధాన్యాలదేనని ఆహారానికి ఖర్చుపెట్టే వ్యయంలో 60 నుండి 68 శాతం ఈ కాయధాన్యాలకే అవుతుందని భారత వైద్య పరిశోధనా మండలి నివేదికలో తెలుపబడింది.

సాధారణంగా భారతీయుని ఆహారములో పాలు, పాలతోతయారయ్యే పదార్థాలు, కాయగూరలు, ధాన్యతైలాలు, పండ్లు, మాంసాహారము చాలా స్వల్ప శాతమే ఉంటుందని కొన్నికొన్ని రోజులలో ఇదంతాఅసలు ఉండనే ఉండదని కూడా అనివేదికలో ఉంది.

దేశంలో ఆహారపు అలవాట్లు, అభిరుచులు మున్నగు వాటిని ప్రాంతీయ రీత్యా అనేక సంవత్సరాలు జరిపిన పరిశోధనలు, దర్యాప్తుల దృష్ట్యా ఈ నివేదిక అందజేయబడింది.

భారతీయాహారాభిరుచులు అలవాట్లు వివరించే ఈనివేదికలో వెల్లడయిన అనేక అంశాలు ఇవి:

నగరంలో నివసించే వ్యక్తి ఆదరముపై వెచ్చించేదేహం మొత్తంఖర్చులో 25 శాతం ఉంటుంది. 9 శాతం పాలనిమిత్తమూ, పాలతో తయారయ్యే పదార్థాల నిమిత్తమూ, 26 శాతము ఇతర ఆహార పదార్థాల నిమిత్తమూ నగరవాసి ఖర్చుపెడతాడు.

ఇక గ్రామాలలో నివసించే పౌరుడు 41 శాతం ఆహార పదార్థాల కోసం, 9 శాతం పాలకోసం, 19 శాతమే ఇతర పదార్థాల నిమిత్తము వ్యయం చేస్తాడు.

బిహార్, ఆంధ్రప్రదేశ్, కాశ్మీర్, మైసూర్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, మున్నగు రాష్ట్రాలలోని పట్టణ ప్రదేశాలలో ఆహారంకొరకు జరిగే ఖర్చు యావద్భారతదేశపు దామాషావ్యయమయిన 60 శాతం కన్న మించి ఉంది. ఈ రాష్ట్రాలలోని గ్రామప్రాంతాల్లో నయితే ఆహారంపై వ్యయం కాశ్మీర్‌లో 77 శాతం, బిహార్, పశ్చిమబెంగాలులో 74 శాతం, ఒరిస్సా, యు.పి. బొంబాయిలలో 70 శాతం పైబడి ఉంటున్నది.

కేరళ, మధ్య ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలలో దామాషా వ్యయంకన్న తక్కువ వ్యయం ఆహారరంగానికి అక్కడి ప్రజలు కేటాయిస్తున్నారు.

కాలరీల లెక్కనచూస్తే పంజాబ్, హిమాచల ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో ప్రతి వయోజనుడు 8 వేల కేలరీలు, ఇతర రాష్ట్రాలలో 2 వేలనుండి 2500 కేలరీలు, కేరళలో 1800 కేలరీలు, పంజాబ్‌లో మధ్యప్రదేశులలో 3800 కేలరీలు రోజుకు ఆహారం స్వీకరిస్తున్నారు.

పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశుల్లో దామాషాన ఒకవ్యక్తి రోజుకు 500 గ్రాముల ధాన్యంతింటాడు. మైసూరు కేరళ, మద్రాసు, బిహారులలో తర్వాత స్థాయిలో వాడకం ఉంది. గుజరాత్ పంజాబులలో 100 గ్రాములకన్న తక్కువ ధాన్యం వాడకము ఉంది. గోధుమవాడకం పంజాబులో అధికం, వ్యక్తి రోజుకు 800 గ్రాములు వాడుతాడు. మధ్యప్రదేశులో 200 గ్రాములు, యు.పి. లో 100 గ్రాములు. హిమాచలప్రదేశ్‌లో 150 గ్రాములు మద్రాసు, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో 20 గ్రాములకన్నతక్కువ.

కాయధాన్యాల వాడకములో అగ్రస్థానం యు. పి. ది, తరువాత మధ్యప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో 60 నుండి 100 గ్రాములలోపు కాయ ధాన్యాల దినసరి వాడకం ఉంటున్నది. కేరళలో 20 గ్రాములకన్న తక్కువ వాడకమే ఉంది.

పాలు, పాలతో తయారయ్యే వస్తువుల వాడకములో పంజాబ్‌లో ప్రతివ్యక్తి రోజుకు 220 గ్రాముల వరకూ వాడుతాడు. గుజరాత్‌లో 140 గ్రాములకన్న కొద్దిగా తక్కువ. మహారాష్ట్రలో 100 గ్రాములు, కేరళ బిహార్‌ల్లో 20 గ్రాములకన్న తక్కువ.

—

## మెట్ట వ్యవసాయానికి కొత్త పనిముట్లు

సంవత్సరానికి 15 అంగుళాల కంటె తక్కువ వర్షముపడే ప్రాంతాలలో సాధ్యమైనంత ఎక్కువగా నేలను కాపాడవలసిన అవసరము ఎంతైనావుంది. ఇటువంటి ప్రాంతాలలో భూసార పరిరక్షణ పద్ధతులను, మెట్ట వ్యవసాయపు పద్ధతులను అవలంబించకుండా ఏ పంటనైనా పండించడం కష్టమే. మహారాష్ట్రములో వర్షము తక్కువగా పడే ప్రాంతములో బొంబాయ్ మెట్ట వ్యవసాయపు పద్ధతి" అనే ఒక కొత్త పద్ధతిని అవలంబించడం వలన మంచిఫలితాలు లభించాయి. దేశములో అటువంటి పరిస్థితులే వుండే ఇతర ప్రాంతాలలో కూడా ఈ పద్ధతులను అవలంబించి, మంచి ఫలితాలను పొందవచ్చును.

మహారాష్ట్రలో వర్షము తక్కువగా కురిసే ప్రాంతాలలో మధ్య మధ్య గట్లనువేసి నీటిని పొదుపుగా వాడి వ్యవసాయముచేసే పద్ధతికి లోపుగా అభివృద్ధి చెందిన పనిముట్ల సహాయముతో మెట్ట వ్యవసాయపు పద్ధతులను రైతులు అవలంబించి, మంచి ఫలితాలనుపొందుతున్నారు. ఈ కొత్తరకము పనిముట్లను ఉపయోగించడం ద్వారా తమకు లభించే నేమను చక్కగా వినియోగించుకోగలుగుతున్నారు. మనకులభి చే కొద్దినేమను ఎక్కువ మొక్కలు వినియోగించుకొనవలసి వస్తుంది. అందుచేతనే పంట కూడా తక్కువ పండుతుంది. ప్రస్తుతము కొన్న విత్తనాలను స్థానికముగా 9.12అంగుళాల దూరములోనాటుతున్నారు. దీనికి బదులుగా 18 అంగుళాల దూరములో నాటినట్లయితే మొక్కలకు కావలసిన నేమ లభించి, పంట బాగా పండగలదని పరిశోధనలద్వారా తేలింది. విత్తనములకు తగినంత నేమ లభించుటకు వాటిని చల్లిన తరువాత వెంటనే కప్పివేయవలసివున్నది. ఈ విధముగా మట్టిని కప్పివేయడానికి ఇంతవరకూ 2 అడుగులు పొడవు చెక్కలువుండే గుంటకను ఉపయోగించేవారు. ఇప్పుడు 4 అడుగులు పొడవు వుండే గుంటకను ఉపయోగించి మంచి ఫలితాలను పొందుతూన్నారు.

దక్షిణ ప్రాంతములో రెండు జతల ఎడ్లను కాడికికట్టి, మూడు లేక నాలుగువనిముట్లను మొక్కల వరుసల నడుమ నేద్యమునకై ఉపయోగించుతూన్నారు. మొక్కల వరుసలనడుమ ఈ విధముగా భూమిని పెల్లగించుటవలన కలుపు మొక్కలుచచ్చిపోయి, గడ్డి ఆకులు మొదలైనవి కుళ్ళి, భూమికి మంచి సారము చేరుతుంది. మొక్కలకు కావలసిన నేమ కూడా దీనివలన సగినంతగా భూమిలో నిలువ వుంటుంది. ఈవిధముగా మొక్కల వరుసల నడుమ వ్యవసాయానికి ఒక పూర్తి రేకు గుంటకను, పళ్ళ గుంటకను ఉపయోగించడము లాభదాయకముగా వుంటుంది. ఇటువంటి సాధ

## ఆస్బెస్టాస్ కప్పు కూలిపడి 35 మందికి గాయాలు

తెనాలి, మార్చి 18

తెనాలి మున్సిపల్ హైస్కూలు నాటక ప్రదర్శనాన్ని తిలకించేందుకు కొంత మందిజనం స్కూలు ఆస్బెస్టాస్ కప్పు పైకి ఎక్కడంతో నేటి వేకువజామున అది కూలిపడి 35 మందికి గాయాలు తగిలాయి. ఇందులో పది మందికి తీవ్రముగా గాయాలు తగిలాయి.

ఈసంఘటనవల్ల ఎట్టి అంతరాయం లేకుండానే నాటకం తెల్లవారుజాము 5-30 గంటలవరకు జరిగింది.

## రివెన్యూమంత్రికి సర్వే సెటిల్మెంటు శాఖ ఉద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 19

మొన్న ఆదివారంనాడు హైదరాబాద్ ఎన్. జి. ఓ. ల కేంద్ర సంఘము ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. టి. కన్నప్ప సర్వే - సెటిల్ మెంట్ డిపార్టుమెంట్‌కి చెందిన ఉద్యోగస్థుల కోరికల విజ్ఞప్తిని సమర్పించారు. మంత్రిగారు ఆ విజ్ఞప్తిని సావధానంగా విని ఉద్యోగస్థుల కోరికలను వ్యక్తిగతముగా పరిశీలిస్తానని కార్యదర్శికి హామీ ఇచ్చారు.

## నాల్గయిదు ప్రణాళికల్లో మరో 55 నూలు మిల్లులు

### దాదాపు 30 వరకూ సహకార రంగంలో ఏర్పాటుకావచ్చునని కేంద్ర ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 19

నాల్గో ప్రణాళికలోను, ఐదో పంచవర్ష ప్రణాళికాకాలంలోను కొత్తగా 55 నూలు మిల్లులు ప్రభుత్వ రంగమందు, సహకార రంగమందు ఏర్పాటవుతాయని కేంద్ర వాణిజ్య శాఖ డిప్యూటీమంత్రి శ్రీ యస్. వి. రామస్వామి నేడు లోకసభలో తెలియజేశారు.

ప్లానింగ్ కమిషన్‌తో సమాలోచించి ఈ మిల్లులు ఏయే ప్రాంతాలలో ఏర్పాటుచేయాలో ప్రభుత్వం నిర్ణయిస్తుందట. ఈ సందర్భంగా వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని మంత్రి అన్నారు.

ఇవాళ 25 మిల్లుల వరకూ ప్రభుత్వరంగంలోను, మిగిలినవి సహకారరంగంలోను ఏర్పాటుకావచ్చునని కూడా శ్రీ రామస్వామి సూచించారు.

మరో ప్రశ్నకాయన జవాబిస్తూ చేనేత పరిశ్రమకు దెబ్బతగులుతుందికాబట్టి మరమగ్గాలకు స్వేచ్ఛాగా లైసెన్సునివ్వడాన్ని ప్రభుత్వం అనుమతించబోదని తెలిపారు. ప్రస్తుతంగల లైసెన్సింగ్ విధానం విఫలమైనట్లు అశోక మెహతా కమిటీ అభిప్రాయం వెల్లడించింది. ప్లానింగ్ కమిషన్ కూడా ప్రభుత్వాభిప్రాయముతో ఏకీభవించి మరమగ్గాల లైసెన్సులకు కొన్ని షరతులు విధించడం అవసరమని భావించినట్లు శ్రీ రామస్వామి పేర్కొన్నారు.

మరమగ్గాల విచారణా సంఘం నివేదిక ఇంకా ప్రభుత్వపరిశీలనలో ఉన్నట్లు కూడా డిప్యూటీ మంత్రి శ్రీ రామస్వామి తెలియజేశారు.

## సాయుధ దళాలకు నర్సింగ్ ఉద్యోగులు

### సైనిక-నర్సింగు సర్వీసులో కమిషన్డు ఉద్యోగాలకు దరఖాస్తులు

న్యూఢిల్లీ, మార్చి 19.

సైనిక నర్సింగు సర్వీసులో శాశ్వతిక కమిషన్ల మంజూరుకు 21-35 సంవత్సరాల మధ్య వయస్సుగల అవివాహితులు, విడాకులు తీసుకున్నవారు, భర్తలు లేక యితర కారణాల వల్ల విడిపోయిన స్త్రీలు, వితంతువులు, ప్రభుత్వ ఆమోదం పొందిన ఆస్పత్రులలో నర్సింగులో సంపూర్ణ శిక్షణ పొందివున్నవారు దరఖాస్తులు పంపవచ్చును.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న నర్సులు డిప్యూటేషన్ నిబంధనల ప్రకారం ఆయా శాఖల ద్వారా దరఖాస్తులు పంపాలి. మాన్యతగల శిక్షణపొందని సివిలియన్ నర్సులు, సివిలియన్ సంస్థలలో మంచితనాని శిక్షణ పొందుతున్నవారూ, శిక్షణ పూర్తి చేస్తామని హామీయిచ్చే పక్షంలో యిందుకు దరఖాస్తులు పంపవచ్చు.

ఎన్నుకున్న అభ్యర్థులకు లెఫ్టినెంట్ హోదాఇచ్చి రు.810-880 స్కేల్లోనేత నము యిస్తారు. 9 ఏళ్ల సర్వీసు పూర్తి అయినతర్వాత కెప్టెన్ హోదాఇస్తారు. బి. యస్. సి. నర్సింగ్ డిగ్రీ వున్నవారికి ఒక సంవత్సరంముందే చేరినట్లు పరిగణించి జీతం, సీనియారిటీ ఇస్తారు. డిప్యూటేషన్ నిబంధనల మేరకు చేరే సివిలియన్ నర్సులకు కూడా లోగడ సర్వీసు గడువు లెక్కలోకి తీసుకుని అ ప్రకారం జీతం, సీనియారిటీ నిర్ణయిస్తారు.

ఎంచుకున్న అభ్యర్థులకు కరువు భత్యం, నగరభత్యం, దుస్తులు, వార్షిక భత్యం ఇస్తారు. ఉచితవసతి, సాలుకు రెండు నెలలు వార్షిక శలవు, ఆరు నెలలు సిక్ శలవు మొదలైనవి ఇస్తారు.

దరఖాస్తులు సాయుధదళాల వైద్య శాఖ డైరెక్టరు జనరల్ కార్యాలయము, రక్షణ మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీకి వ్రాసిపొందవచ్చు.

## ఆహార కమిటీల ఏర్పాటు

### రివెన్యూ డివిజనల్ స్థాయిలో

హైదరాబాదు, మార్చి 19

సివిల్ సరఫరాలకు చెందిన కంట్రోల్ ఉత్తర్వులను సమర్థవంతంగా అమలు జరపడానికి సంబంధించిన సమస్యలపై సలహాలివ్వడానికి ప్రభుత్వం ప్రతి రెవెన్యూడివిజన్‌లో ఒకసంఘాన్ని ఏర్పాటు చేసింది.

రెవెన్యూ డివిజనల్ అధికారి (అధ్యక్షులు); జిల్లా సప్లయి అధికారి డివిజన్‌లోని సివిల్ సప్లయి తహసిల్దారుకు (ఎక్స్‌ఫిషియో సభ్యులు). డివిజన్‌కు ప్రాతినిధ్యం వహించే యం. యల్. ఏ. లు, యం. పి. లు ప్రజల నుండి యిద్దరు ప్రతినిధులు. ఆహార ధాన్యాల టోకు వర్తకుల యిద్దరు ప్రతినిధులు. ఆహార ధాన్యాల చిల్లర వర్తకుల యిద్దరు ప్రతినిధులు (సభ్యులు).

కమిటీ విధులు: డివిజన్‌లోని ఆహార సరఫరా, ధరల కంట్రోలుకు సంబంధించిన కంట్రోలుఉత్తర్వులఅమలువిషయాలను యీ కమిటీ ప్రతినెలసమీక్షించి, చర్చలు జరుపుతుంది. యీ విషయాలకు సంబంధించిన అన్ని వివరాలను జిల్లా సప్లయి అధికారి అందజేస్తారు. యీ కమిటీ చేసిన సమీక్ష, తీర్మానాల ప్రతులను అధ్యక్షులు జిల్లాకలెక్టరుకు పంపుతారు. డివిజనల్ కమిటీల తీర్మానాలుర్జు సమీక్షలతో సమగ్రమయి రిపోను. తన సూచనలను కలెక్టరున ప్రతినెలాఖరుకు రివెన్యూ బోర్డుకు (సివిల్ సరఫరాలు). ప్రభుత్వానికి పంపుతారు.

సివిల్ సప్లయి కంట్రోలు ఉత్తర్వులను సమర్థవంతముగాను, చురుకుగాను, సంతృప్తికరంగా అమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి కూడా యీ కమిటీలు సూచనలు చేయవచ్చు. దొంకధరల దుకాణాలు, ప్రభుత్వ కంట్రోలు దుకాణాలను తనిఖీచేసి అక్కడఉండే ఇన్స్పెక్షన్ పుస్తకాలలో తమ సూచనలను వ్రాసే అధికారం యీ కమిటీ సభ్యులకు ఉంది. వారు అవసరమని భావించే పక్షములో తాము పరిశీలన జరిపిన రిపోర్టును రివెన్యూ డివిజనల్ అధికారికి పంపవచ్చు.

## అతివాదుల నుండి మహ్మద్ కున్హి రాజీనామా

### నిర్బంధం నుండి కేరళలో తొలి విడుదల

త్రివేండ్రం, మార్చి 19

కేరళలో నిర్బంధంలో ఉన్న మహమద్ కున్హి అను అతివాద కమ్యూనిస్టును మొన్న విడుదల చేశారు. అతివాద కమ్యూనిస్టుపార్టీతో అన్నిరకాల సంబంధాలనూ తాను తెగతెంపులు చేసుకున్నట్లు రాజీనామా ప్రకటన వ్రాసి ఇచ్చినతరువాత ఈ విడుదలజరిగిట్లు అధికారికంగా తెలుపబడింది.

మహ్మద్ కున్హి ఒక అతివాద కమ్యూనిస్టు దినపత్రిక సిబ్బందిలో పని చేసే కార్యకర్త. దేశ ప్రయోజనాలకు అతివాదుల వైఖరులు కార్యక్రమాలు భంగకరమని తాను విశ్వసిస్తున్నానని అతడివ్వడు వ్రాసి ఇచ్చాడట.

కేరళలో మొత్తం 140 మంది అతివాద కమ్యూనిస్టులు నిర్బంధములో వున్నారు.

## శ్రీ నంబూద్రిపాద్ ఢిల్లీప్రయాణం

అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ మొన్నఉదయం ఢిల్లీకి రైలుదేరి వెళ్ళారు. ప్రధానిని, కేంద్ర హోం మంత్రిని ఆయన కలుస్తారట. ప్రధాన మెజార్టీ పక్షంగా గెలిచిన అతివాద కమ్యూనిస్టుపార్టి కేరళలోమంత్రివర్గం ఏర్పాటు చేయడానికి గల అభ్యంతరాలను గురించి రాజ్యాంగస్థాయిలోఉద్యమించగల అవకాశాల్ని గురించిఆయన ఢిల్లీలో వివిధ పార్టీల నాయకులతోను న్యాయవేత్తలతోనూకూడామాట్లాడుతారట.

## శ్రీ గోవిందనారాయణ చర్చలు

ఇటీవలివరకూ కేరళ గవర్నర్ సుఖోదారుగా ఉన్న శ్రీ గోవిందనారాయణ మొన్న యిక్కడికి వచ్చి గవర్నర్ శ్రీ గిరితో సమాలోచించి నేటి ఉదయమే తిరిగి ఢిల్లీకి వెళ్ళిపోయారు. కేరళపరిస్థితిపై గవర్నర్ నివేదికనుకొంటున్నారా అనిప్రశ్నించగా ఆయన 'లేదు' అని జవాబు యిచ్చారు. తానే మీ గవర్నర్‌కు ప్రత్యేక సందేశం తేలేదని కూడా అన్నారు.

## అస్సాం సరిహద్దుల్లో నాగవిప్లవ ముఠాలు

### సరిహద్దు భద్రతా దళాల జాగ్రత్తాచర్యలు

షిల్లాంగ్, మార్చి 19

నాగరాష్ట్రం-అస్సాం సరిహద్దుల్లో వివిధ ప్రదేశాలందు చిన్న చిన్న ముఠాలుగా నాగవిప్లవకారులు కేంద్రీకరించి ఉన్నట్లు అందిన సమాచారాన్నిబట్టి అస్సాం సరిహద్దు భద్రతాదళాలు సాయుధనాగ విప్లవకారుల శత్రుచర్యలను ఎదుర్కొడానికై అవసరమైన చర్యలు గైకొంటున్నట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

గత వారంలో అస్సాం పోలీసులు రహస్యంగా వ్యవహరిస్తున్న సాయుధ నాగవిప్లవకారుల ముఠాపొకచాన్ని ఎదుర్కొన్నాడు. సిబ్సాగర్ జిల్లాలోని ఒక గ్రామంలో ఈనాగవిప్లవకారులు గ్రామస్థులనుండి లెవీలు వసూలు చేస్తుండగా అస్సాంపోలీసులు వీరిని ఎదుర్కొవలసివచ్చింది. 7 గురు నాగ విప్లవకారులు నిర్బంధింపబడ్డారు పోలీసులకు వారివద్ద కొంతనగదు, రసీదుపుస్తకాలు దొరికాయి.

## ఆస్ట్రేలియా మార్కెట్‌లో ఇండియాకు రైనా పోటీ

కాన్‌బెరా, మార్చి 19

భారతదేశం అమ్ముచూపే ధరలకన్నా పదిశాతం తక్కువ ధరలకు కమ్యూనిస్టురైనా ఆస్ట్రేలియా మార్కెట్‌లో వస్త్రాలు గుప్పిస్తున్నదని సర్ విల్ ఫ్రెడ్ శెంట్ హూగ్స్ చెల్లడించారు.

## రాకపోకలు

కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి మార్చి 28వ తేదీన మధ్యాహ్నం బయలుదేరి హనుమకొండ వెళ్తారు. అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు. వరంగల్లు జిల్లాలో భద్రతాపోటీలలో పాల్గొన్న బియ్యంమిల్లు యజమానుల కుటుంబాలకు హనుమకొండలో ఆయన బహుమతి ప్రదానం చేస్తారు. తిరాణమర్చంట్స్ సంఘానికి కూడా ఆయన ప్రారంభోత్సవము చేస్తారు.

కేంద్రకార్మిక, ఉపాధికాఖలమంత్రి శ్రీ డి. సంజీవయ్య మార్చి 20వ తేదీన సాయంత్రం ఢిల్లీనుండి విమానంలో హైదరాబాదు వస్తారు. మార్చి 21వ తేదీన రాత్రి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్తారు.

మహారాష్ట్ర శాసనమండలి అధ్యక్షులు శ్రీ బి.ఎస్. పాగే మార్చి 20వ తేదీన ఉదయము బొంబాయి నుండి విమానంలో హైదరాబాదు వస్తారు. తిరిగి ఢిల్లీ వెళ్తారు.




హైదరాబాద్-ఎ

శనివారం మార్చి 21

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తన, 7-30 అమరవాణి 7-45 షేక్ దావూద్: తబ్లా 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం 8-30 మరాఠీ శ్రోతలకు 9-00 బచ్చోంకేలియే 9-30 కన్నడ శ్రోతలకు 10-00 సర్గం.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక సంగీత్ 2-10 ఉ-వా, 2-20 బాల వినోదం తోరుగొండ సైనిక విద్యాలయం రూపకం 3-00 తరుణభారతి.

సా॥ 6-00 స్థానిక పత్రికటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 పత్రికాసమీక్ష. 6-20 హైదరాబాదు బి వలె. 7-00 తె-వా, 7-15 హైదరాబాదు బి వలె, 7-30 నగరవాణి నగర శ్రోతలకు జీవనవీధి: టాక్సీ డ్రైవర్ రూపకం జీవితవేగం స్కెచ్ రచన; ఎన్. ఇందిరాదేవి 8-00 ఆంగ్లప్రసంగము 8-10 విరామ సంగీతము, 8-15 చిత్రసీమ 8-45 ప్రసంగం (ఉర్దూ), 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 షేక్ దావూద్: తబ్లా 9-45 నవరస ఉర్దూలో కార్యక్రమము 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, పత్రికాసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-10 బి. యస్. రాజఅయ్యంగార్ 2-20 హైదరాబాదు ఎ వలె.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె. 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 వాద్యగోష్ఠి: నిలయ విద్యాంసులు 8-00 హైదరాబాదు ఎ వలె 8-45 వీణ, వయొలిన్ 8-55 హైదరాబాద్ ఎ వలె, 9-15 పోకస్ 9-30 సంగీతామృతం వేదారణ్యం జి. వేదమూర్తి పిళ్ళై: నాదస్వరం 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణసూచన, పత్రికాసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-సి

246.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (రిలే)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి 7-45 సుబద్ధ సంగీత్ 8-00 అం-వా, 8-15 ప్రాంజలి, 8-30 పాలపిల్లి.

మ॥ 12-30 సి. కె. సరోజ 1-00 రంగవల్లి 1-40 హిం-వా, 1-50 తె-వా. 8-00 తరుణభారతి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 పత్రికాసమీక్ష, 6-20 గ్రామస్థుల కార్యక్రమం విజయ విలాసము కథాకాలక్షేపం ఎ. లేదిమనీలారాణి 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 ఫిల్మ్ సంగీతం, 7-45 పాలగుమ్మి విశ్వనాథం: వీణ 8-55 టాపిక్ ఫర్ టుడే. 9-00 అం-వా, 9-15 పోకస్, 9-25 విరామ సంగీతము, 9-30 రాగరసం: అపూర్వరాగములు సమర్పణ, సోలేటి వెంకటేశ్వర్లు 9-45 లలితసంగీతం; యమ్. వి. వాగరాజు 10-00 సి. కె. సరోజ 10-30 అం-వా 11-05 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.


## అశోకస్తంభం

తహసీల్ కార్యాలయం హైదరాబాద్ తా॥ మర్కజ్ హైదరాబాద్

నెం. ఎ5/5158/60

### నోటిఫికేషన్

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తహసీల్ కార్యాలయం తా॥ మర్కజ్ నుంచి తెలియచేయటము యేమనగా శ్రీ బాగని రాజయ్య తండ్రి నర్సింహులు కుమారుడు శ్రీ బాగని అంతయ్య అస్థి సర్వే నెం. 212/1-2 218/1 - 222 - 223 - 224 - 226/1 - 226/2 - 258 - 259 - 199 - 200 - 260 - 246/1 నుంచి 5 మజారీ నేరడుమెట్ట రామకృష్ణాపురం మల్కాజిగిరి గ్రామము పులి అబ్కారీ బకాయ కొరకు జప్తు అయినవి బకాయ 1357 ప వ - 1361 ఫసలీ సంవత్సరము మద్రాసు రికవరీ అక్టు క్రింది ప్రకారం హైదరాబాద్ శేకారకొరకు నోటిఫికేషన్ గెజెట్‌లో యివ్వబడినది. హైదరాబాద్‌కు తి. 26 మార్చి 1965 వ (11) గంటకు మోక్కాపై నిర్ణయము చేయబడినది. కాబట్టి మీకు ఇట్టి అస్తిని మోక్కాపై హాజరు వుండి హైదరాబాద్‌లో సవాల్ చేయగలరు. ఇదిగాక రెండు ఇండ్లు మరియు వ కంపౌండు నెంబర్లు 281 - 229 మరియు పశువుల కొట్టముకూడా పైన చూపబడిన అస్తితోబాటు హైదరాబాద్ శేకారు కాగలదు. ఇష్టము వున్నవారు సవాలు చేయగలరు. ఎవరి సవాలు యెక్కువవున్న వారిపేట శేకార కాగలదు. ఎవరి పేరట హైదరాబాద్ శేకారు కాగలదో వారు 15% రకము వెంటనే చెల్లించవలెను. ఇతర విషయములు హైదరాబాద్ సమయములో తెలియజేయబడును.

తహసీల్ దారు తా॥ మర్కజ్ హైదరాబాద్


దివాన్‌దేవిడి వద్ద వేలం

నేడు తనిఖీ, రేపు ఉ॥ 10-00 గం॥ అమ్మకం

భవనమునకు పనికివచ్చు కొంబాయి తయారీ ఫర్నిచర్, వార్డ్‌రోబ్స్, డ్రెస్సింగ్, సింగిల్ & డబుల్ బెడ్స్, సోఫాసెట్, మార్బుల్ టాప్ టేబుల్స్, చెక్కడపు కొయ్యకుర్చీలు, డ్రెస్సింగ్ టేబుల్స్, కాకరీ, డ్యూరీలు, ఫ్యాన్లు, సైకిళ్ళు, ఇతర గృహాలంకరణ వస్తువులు, రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఐరన్‌గర్డర్స్, విస్పతీయబడిన భవనము యొక్క నిర్మాణపు సామాగ్రి, నిరుపయోగమైన మోటార్ ట్రక్కు భాగములు, సైకిల్ భాగములు, కిరోసిన్ ఆయిల్ పంప్, డి. డి. టి. పంప్ అండ్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయపు ఇతర నిరుపయోగమైన స్టోర్ సామాగ్రి గలదు.

జె. మూసా అండ్ సన్స్, అక్షనీర్స్

దివాన్‌దేవిడి, హైదరాబాద్, ఫోన్: 44111.



4వ సంయుక్త వారం

జోహర్ ఫిల్మ్స్ వారి:

జోహర్, మహమూద్ నటించిన

గోవా

తా: మహమూద్, ఐ.యస్ జోహర్, సిమి, సోనిక్షా సహాని.

దర్శకత్వం: ఐ. యస్. జోహర్

సంగీతం: కల్యాణ్‌జీ ఆనంద్‌జీ

రాయల్ - హైదరాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

అంజలి - సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

11వ వారం

అనుపమ ఫిల్మ్స్ వారి:

ఉయ్యాల జంపాల

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, చలం, సూర్యకాంతం, రమణారెడ్డి, మీనాకుమారి.

అమర్ - చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-15, 9-30

మరియు

ప్రభాత్ నిజామాబాద్ — విక్రమ్ గద్వాల్

తదుపరి మార్పు:

శశిమహల్ రాయ్‌చూర్ — భారత్ మహబూబ్‌నగర్

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

6వ సంయుక్త వారం

తా: ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజబాబు, రాజశ్రీ.

బసంత్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

రెండు థియేటర్లలో ఆటల సమయములలో పై తరగతులకు అడ్వాన్స్‌బుకింగ్

మరియు

రాజరాజేశ్వరి వరంగల్ — మోహన్ నిజామాబాద్

వెంకటలక్ష్మి ఖమ్మం — నరసింహా టాకీస్ నాగార్జునసాగర్

నేడే చూడండి! రోజూ 3 ఆటలు!! అశోక్ మూవీస్...

సుమంగళి

దర్శకత్వం: ఆదుర్తి

హైదరాబాద్ - దీపక్ బాబు

శ్రీ వాణీ ఫిలింస్

నారీజాతి జన్మే

తారాగణం: ఎన్. టి. రామారావు, సావిత్రి, జమున

నిర్మాత: S.V. రంగారావు B.Sc. సంగీతం: ఆర్. సుదర్శనమ్

రహత్ మహల్ - ముషీరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

మరియు సుందర్ - ఖమ్మం, నాగేశ్వర్ - కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

నేడే చూడండి — నేడే చూడండి

25 వారాలు విశాలాంధ్ర ప్రేక్షకులను సమ్మోహితులనుచేసి విజయమందుకొన్నదై, అఖిల భారత ద్వితీయ యోగదానం పతకము పొంది, జకార్తాలో జరిగిన ఆఫ్రో ఆసియన్ ఫిలిం ఫెస్టివల్‌లో బహుమతులందుకొన్న రాజ్యం పిక్చర్స్ వారి:

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, రేలంగి, ఎల్. విజయలక్ష్మి.

దర్శకత్వం: కె. కామేశ్వరరావు బి. ఏ.

అజంతా - సికింద్రాబాద్‌లో

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ.

6 రోజులు మాత్రమే

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

గుడి గంటలు

నిర్మాణం: సుందర్‌లాల్ నహాతాడూండీ. — సంగీతం: ఘంటసాల.

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, జగ్గయ్య, రేలంగి, నాగయ్య, రమణారెడ్డి, గిరిజ వాసంతి.

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30

నేటి రాత్రి — నేటి రాత్రి

అమృత్ కళామందిర్ సమర్పించు:

టార్జన్ & కింగ్‌కాంగ్

తా॥ ముంతాజ్, రణ్‌ధ్వజ్, తేలాలోప్, భగ్‌జాన్, దారాసింగ్, షకీలాజాన్ భూపాలి.

దర్శకత్వం: ఎ. పంపీర్. — సంగీతం: రాబిన్ బెనర్జీ.

అశోక్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: మ॥ 12-30, 3-30, 6-30, 9-30

-న్యూ సర్‌గమ్ పిక్చర్స్ రిలీజ్.

# పరిపాలనా ట్రిబ్యునల్ నియామకానికి ముఖ్యమంత్రి విముఖత

హైదరాబాదు, మార్చి 19

పరిపాలనా యంత్రాంగములో ట్రిబ్యునల్‌ని నియమిస్తే క్రమశిక్షణకి లోటురావడమేగాకుండా మరో పరిపాలనా యంత్రాంగము నెలకొనే ప్రమాదంవుందని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అన్నారు. ప్రభుత్వాధికారులిద్దరు లక్షణాలను దృష్టికి తెచ్చేందుకు పరిపాలనా ట్రిబ్యునల్స్‌నుస్థాపించే ఉద్దేశ్యం ప్రభుత్వానికివుందా అని శ్రీ వి. రాజగోపాల నాయుడు అడిగారు.

అలాంటి ట్రిబ్యునల్స్‌ని నియమించే అవసరంలేదని అధికారుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తేవడానికి రాజ్యాంగములో అవకాశాలు కల్పించబడ్డాయని ముఖ్యమంత్రి చెప్పారు.

పరిపాలనా సంస్కరణల కమిటీకి అధ్యక్షత వహించిన మాజీ రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ కె. యస్. ఉన్నితన్ పరిపాలనా ట్రిబ్యునల్స్‌ను నియమించడం మంచిదన్నారుకాని, ఆ కమిటీలో మరో సభ్యుడు వ్యతిరేక అభిప్రాయాన్ని కూడా వెల్లడించారనే సంగతి సభ్యులు గుర్తుంచుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. ట్రిబ్యునల్స్ నియామకంవల్ల అధికారుల బాధలు చెప్పుకునేందుకు ఒకమార్గము వుంటుందని, అధికారులకు శాసనసభను అభ్యర్థించే హక్కులేనందున ఇలాంటి ట్రిబ్యునల్స్ అవసరంవుందని శ్రీ తెన్నేటి విశ్వనాథం వివరించి చెప్పారు.

అప్పుడు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ట్రిబ్యునల్ అనగానే మళ్ళీ అపీలు చేసుకునేందుకు మరో కమిటీ ఈ రకంగా అంతకు నేది వుండదని, కేంద్ర అధికారుల ఆరోపణలను, బాధలను వినడానికి డిపార్టుమెంటల్ అధికారులు, పై అధికారులు వున్నారని అన్నారు.

శ్రీ టి.కె.ఆర్. శర్మ-సంస్కరణల కమిటీకి మళ్ళీ ఈ సమస్యను పరిశీలించే అర్హత వుందా అని అడిగినప్పుడు ముఖ్యమంత్రి వుందని జవాబిచ్చారు.

శ్రీ సి. బాలిరెడ్డి మాట్లాడుతూ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్స్ ఈ విషయాన్ని పరిశీలించగలవా అని అడిగారు. ఇంతకుపూర్వమే అలాంటి ఫిర్యాదులను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్సు దర్యాప్తు చేశాయని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

ట్రిబ్యునల్‌ను ప్రభుత్వము నియమించాలని, దాటికోసం ప్రభుత్వము ఇదమిత్థంగా కొన్ని నియమములు-పరయిన పద్ధతి వుండేట్టు చూడాలని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లన్నారు.



రాష్ట్ర సమాచార కేంద్రంలో రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నిర్వహింపబడిన బాలల చిత్రలేఖన, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి 18 వ తేదీన రవీంద్ర భారతిలో రాష్ట్ర సాంస్కృతికశాఖామంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు బహుమతులు పంచారు, అదేరోజున శ్రీ కోటవున్నయ్య (ఎం. పి.) రచించిన "మందేకొండలు" అను తెలుగు నాదురాక్రమణ నిరోధయత్నస్మరణగల నాటికను ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘంవారు సమాచార తరపున ప్రదర్శించారు.

ముఖ్యమంత్రి ఆ సలహాను నిరాకరించారు. శ్రీ తెన్నేటి విశ్వనాథము ఈ ట్రిబ్యునల్‌ల నియామకము విషయాన్ని తిరిగిపరిశీలించాలనిడిమాండ్ చేశారు.

## రాష్ట్ర ప్రజలకే ముఖ్య పరిశ్రమల్లోఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం

ప్రభుత్వం ఆచరణలో పెడుతుందని ముఖ్యమంత్రి హామీ

హైదరాబాదు, మార్చి 19

రాష్ట్రములో నెలకొల్పబడుతున్న వివిధ ప్రభుత్వ-ప్రయివేటు పరిశ్రమల్లో సాంకేతిక నిపుణుల నియామకముతోపాటు ఇతరఉద్యోగాల్లోరాష్ట్ర ప్రజలకే ప్రాముఖ్యం ఇస్తాయిదుకుందని శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి హామీఇచ్చారు. సాంకేతిక నిపుణులు రాష్ట్రంలో లభ్యంకాకపోతే ఇతరరాష్ట్రాలనుండి నియమించబడుతారనికూడా వారు చెప్పారు.

విశాఖపట్నంలో స్థాపించబడనున్న కోరమాండల్ ఎరువుల కర్మాగారం విషయమై నిన్న చాలామంది సభ్యులు అడిగిన సప్లిమెంటరీ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆపై హామీ ముఖ్యమంత్రి ఇచ్చారు.

ఒక సందర్భంలో సభాపతి కలుగజేసుకొంటూ అడుగబడిన ప్రశ్నలు రాష్ట్రంలో ఏరోప్రత్యేక ప్రభుత్వ పరిశ్రమలగురించి కాదని మొత్తంపై రాష్ట్ర ప్రజలకు స్థాపించబడుతున్న పరిశ్రమలలో ముఖ్యమైన స్థానాల్లో, నిపుణుల నియామకంలో న్యాయము చేకూరడంలేదనే ఆరోపణలు వస్తున్నాయని, ముఖ్యంగా రామచంద్రాపురములో స్థాపించబడుతున్న భారీవిద్యుత్ పరికరాల కర్మాగారం విషయములో ఆరోపణలు వచ్చాయని ముఖ్యమంత్రికి చెప్పారు.

అప్పుడు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ భారీవిద్యుత్ పరికరాల కర్మాగారానికి సంబంధించినంతవరకు ఉద్యోగాల నియామకం కమిటీలో ఒక దివ్యాటి సెక్రటరి సభ్యుడుగావున్నాడనీ, రాష్ట్రంలో నెలకొల్పబడుతున్న ప్రభుత్వ-ప్రయివేటు పరిశ్రమల్లో రాష్ట్రప్రజలకే ప్రాముఖ్యం తప్పక ఇవ్వబడుతుందని చెప్పారు.

కోరమాండల్ ఎరువుల కర్మాగారం. 82.5 కోట్ల వ్యయంతో స్థాపించబడుతూవుందని, డిసెంబర్ 1966లోగా అది ఉత్పత్తి ప్రారంభిస్తుందని వారు అంతకుముందు చెల్లడించారు.

రాష్ట్ర అంచనాల కమిటీ ప్రణాళిక కార్యక్రమాల అమలులోచేసిన అంచనాల ప్రకారం కొనసాగుతున్నస్కీములను ప్లానింగ్ కమీషన్ వర్కింగ్ గ్రూపు ప్రశంసించిందని కూడా శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న చెల్లడించారు.

ఈకమిటీ వ్యవస్థను పరిశీలించడానికి ఇంతకు పూర్వమే మహారాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి మనరాష్ట్రాన్ని సందర్శించారని వారుచెప్పారు.

అంచనాల కమిటీకి తనపరిపాలనా వ్యవస్థలో స్వాతంత్ర్యంవుందని మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెప్పారు.

### పోలీసుల జీతాలు

పోలీసు కానిస్టేబుల్ జీతాలు పెంచే విషయం ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తూవుందనిఆంధ్రప్రదేశ్ హోంమంత్రి నిన్న శాసనసభలో చెప్పారు.

అసెంబ్లీఎదుట కాన్‌స్టేబుల్ కాని ఒక వ్యక్తి పోలీసులజీతాలు పెంచేందుకుగాను కొన్నిరోజులనుండి నిరశనవ్రతం కొనసాగిస్తున్నాడని ఆ విషయమై ప్రభుత్వం పంచేస్తూవుందని. శ్రీటి. కె. ఆర్. శర్మ (యస్.యస్.పి)అడిగారు.

అవ్యక్తి "సత్యాగ్రహం" గురించి నేనేమీ చెప్పలేనని. పోలీసుల వేతనాల వృద్ధివిషయంమాత్రం ప్రభుత్వం పరిశీలిస్తూవుందని మంత్రిగారన్నారు.

# భారత రైల్వేల కోసం 21 డీసెల్ ఎలక్ట్రిక్ ఇంజన్లు

## కొనుగోలు నిమిత్తం అమెరికా నుండి 3.8 మిలియన్ డాలర్ల కొత్త ఋణం

వాషింగ్‌టన్, మార్చి 19

అమెరికా అందజేసిన ఋణసహాయముతో భారతరైల్వేలకోసం 21 డీసెల్ ఎలక్ట్రిక్ గుడ్సు ఇంజనులు కొనుబడి చేస్తారని తెలుస్తున్నది.

ఈఋణం ప్రకారం 3 8 మిలియన్ డాలర్లు భారత ప్రభుత్వానికి లభిస్తాయి.

1958నుండి భారత రైల్వేల అభివృద్ధినిమిత్తం అరు ఋణాలను అమెరికా సహాయత సంస్థలు అందజేశాయి వాటిమొత్తం విలువ 181060000 డాలర్లు.

ఈకొత్త ఋణాన్ని భారతప్రభుత్వము 40 సంవత్సరాలలో తీర్చుకుంటుంది. 10 సంవత్సరాల గ్రేస్ పీరియడ్ కూడా ఈ వ్యవధిలోనే కలిసి ఉంది. గ్రేస్ పీరియడ్ కాలంలో 1 శాతం చొప్పున మిగిలిన 30 సంవత్సరాలలో 2నర శాతం చొప్పున వడ్డీ వసూలు చేయబడుతుంది.

## అలెగ్జిలియొనోవ్ సాహసోపేత చర్య

విశ్వాంతరాళంలో అడుగిడిన ప్రప్రథమ మానవుడు

మాస్కో, మార్చి 19

ప్రప్రథమ పర్యాయం విశ్వాంతరాళంలో అడుగిడి ఇంతవరకు ఆ తరిక పరిశోధనలలో ఉన్న కొదవను పూరించిన ఒక సోవియటు వ్యోమగామి, అంతరిక్షచరిత్రలో అద్వితీయస్థానాన్ని ఆక్రమించారు.

ఈ చరిత్రను సృష్టించిన యోధుడు ఒకవిద్యుత్ తండ్రి 30 యేండ్ల వయస్సుకల లెఫ్టినెంట్ కర్నల్ అలెగ్జిలియొనోవ్.

ఇతడు ప్రత్యేకమైన దళసరి దుస్తుల సూటు ధరించి కవచం కలిగియుండి, తను ప్రయాణంచేసిన అంతరిక్ష నౌక నుండి విశ్వాంతరాళంలోకి అడుగిడి భారరహితస్థితిలో కిమీటర్ల పొడుగున వలయాకారంగా పల్టీలుకొట్టి తిరిగి సురక్షితంగా తన నౌకలో చేరాడు.

గంటకు 18 వేల మైళ్ళ వేగంతో భూమికి 8 వందల మైళ్ళదూరాన తన ప్రయాణాన్ని కొనసాగించే ఈనౌకలో జరిగిన శరీరంగుర్రొడిచే సైదృశ్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రజలు టెలివిజన్‌లో సందర్శించి తన్మయత్వం చెందారు.

ఈ సంఘటన అంతరిక్ష పరిశోధన పోటీలో ప్రపంచంలో రష్యాకు అగ్రస్థానం ఆపాదించినదని పలువురు శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అంతరిక్షంలో ఈయాత్రికుడు ప్రయత్నించిన ప్రయోగాలు ఏమిటో అధికార వర్గాలనుండి ధ్రువీకరణ దొరకనప్పటికీ, అంతరిక్షంలో నక్షత్రమండలానికి వెళ్ళేందుకు వీలుగా ఉపగ్రహ కేంద్రాలను నెలకొల్పే అవకాశాలను ఈయన పరిశీలించారని భావించటం జరిగింది. అది అత్యంత సాహసోపేతమైన చర్య. ఈ వ్యోమగామి తన ప్రయాణాలకు తెగించారు. అంతరిక్షంలో భారతహిత ప్రాంతంలో సంచరించే సమయంలో సూర్యునివాడి కిరణాల అపరిమిత వేడికి ఆతని సూటుకు ఏమాత్రం రంధ్రంపడినా అక్కడికక్కడే అతడు బగ్గునమండి చచ్చేవాడు. ఆ విషయం అలెగ్జిలియొనోవ్ కూ తెలుసు బహు సాహసించాడు.

అంతరిక్ష నౌకలో ఆతనికి ఆమర్చబడిన సంబంధాలు తెడిసినా అతడు ఇతర వ్యోమగాములవలెనే రెండు వారాల పాటు కక్ష్యలోనే విహరించి చివరకు అంతరిక్ష నౌక ప్రవేశద్వారం భూ వాతావరణంలోకి పునః ప్రవేశించేవాడు అదీ జరిగి యుండలేదు.

అంటే, త్వరలోనే ఇటువంటి ప్రయోగాలు మరికొన్నిజరుగనున్నట్టు ఇక్కడ వినిపిస్తోంది.

## వృద్ధాప్యపు పెన్షన్‌లకు 25 లక్షల కేటాయింపు

రాష్ట్రఅసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(గోల్కొండ పత్రిక విలేఖరి)

హైదరాబాద్, మార్చి 19

ఈసంవత్సరం వృద్ధాప్యపు పెన్షన్‌లకు 25లక్షలరూపాయలు కేటాయించి అంతకన్న ఎక్కువ ఖర్చుయినప్పటికీ భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఈవిషయంలో కుల,మత,లింగజాతి వివక్షతలేమీ చూపబడగూడదని జిల్లాకలెక్టర్లందరికీ తాము, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి లేఖలు వ్రాసినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

అంతకుముందు శ్రీ వెల్సాండజీ, శ్రీ పి. సుబ్బయ్య, రాజగోపాల్ నాయుడు, రామగోపాల్ రెడ్డి తదితరులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ 1961-62 నుండి గత మూడేండ్లలో వృద్ధాప్యపు పింఛన్‌కుగాను ప్రభుత్వం 6.72లక్షల రూపాయలు కేటాయించినట్టు సాంఘిక సంక్షేమశాఖా మంత్రి శ్రీమతిసరోజినీదేవి తెలియజేశారు.

హోటల్ జాలిశాలో పేరు లేనంత మాత్రాన వృద్ధాప్యపు పెన్షన్ పొందడానికి ఎవరూ అనర్హులుగా పరిగణింపబడరనీ. యితరత్రా వారి వయస్సు మొదలగు వివరాల ధృవీకరణ జరిగిన తరువాత వారికి అది మంజూరు చేయబడుతుందని మంత్రి అన్నారు.

పంచాయతీ సమితులకు ఈ డబ్బు మంజూరుచేసే అధికారాలు యివ్వబడినందున రాజకీయపక్షపాతం చూపటానికి అవకాశం ఉన్నందున నే, తహశీల్ దార్లకు ఈ బాధ్యత అప్పగించడం మంచిదని కొందరు సభ్యులు సూచించగా అలాంటిదేమీ లేదనీ కేవలము కలెక్టర్లే ఈ విషయం చూడాలంటే అలస్యానికి అవకాశం ఉన్నదనే ఉద్దేశ్యంతో బి.డి.ఓలకు కూడా అధికారాలుయివ్వటం జరిగినదనీ, తగినంత డబ్బు కేటాయించి అవసరమైతే యింకా కేటాయించడానికి సంసిద్ధతను ప్రభుత్వం తెలిపినతరువాత, అర్హులైన వారందరికీ ధనం మంజూరు చేయవలసినదిగా అధికారులకుఆదేశాలుయిచ్చిన తరువాత ఏ వివక్షతలు చూపడానికీ ఆస్కారంలేదని ముఖ్య మంత్రి స్పష్టీకరించారు.

డాక్టర్లు వయస్సుకు సంబంధించిన సర్టిఫికెట్ పొందటంలో వృద్ధులు అసౌకర్యం పొందుతున్నారనీ, అందుకుగాను ధనంకూడ వెచ్చించవలసిన పరిస్థితులు ఉండటంవలనఈసర్టిఫికెట్ యిచ్చే అధికారం శాసనసభ్యులకుకూడ దత్తం చేస్తే సమంజసంగా ఉండగలదనే ఒక సూచనకు సమాధానమిస్తూ సర్టిఫికెట్ ఎవరైనా ఇవ్వవచ్చునని అయితే అది నియమానుగుణంగా ఉండి పరిగణింపబడాలంటే వైద్యులే యివ్వవలసిన అవసరం ఉన్నదని ముఖ్యమంత్రి అన్నారు.

# విజయవాడ పట్టణంలో వివిధ నేరాలకు 123 మందికి శిక్షలు

శ్రీ ముమ్మనేని వెంకటామయ్యచే విధింపు

విజయవాడ, మార్చి 19

సెకండ్ క్లాస్ ప్రిసైడింగ్ మెజిస్ట్రేట్ శ్రీ ముమ్మనేని వెంకటామయ్య ఈవారము పట్టణములో వివిధ రకాల నేరాలు చేసిన వ్యక్తులు 123మందికి శిక్షలు, జరిమానాలు విధించారు. నేరస్తులను చురకగా వదలక శిక్షలు జరిమానాలు విధించటమువల్ల విజయవాడ పట్టణంలో పరిస్థితి యిటీవల కొంత అదుపులోనికి వచ్చినది.

గత మంగళ వారం నాడు శ్రీ వెంకట్రామయ్యగారు 14మంది రౌడీలకు తలా నాలుగు వారాలు కఠిన శిక్ష విధించి మరొక 18మందికి జరిమానాలు వేశారు.

శ్రీ వెంకట్రామయ్యగారే, జూదం ఆడిన నేరానికి మరొక నలుగురికి 4 వారాలపాటు జైలుశిక్షలు, సినిమా హాల్సులో పొగతాగిన నేరానికి 14 మందికి, రోడ్డు నిబంధనలను ఉల్లంఘించినందుకు 75మందికి కూడ జరిమానాలు విధించారు. జరిమానాలవల్ల 1871 రూపాయలు వసూలైంది.

పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. సింగరాజు పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ వి. వి. కృష్ణారావు నాయుడు, శ్రీ యస్. పట్టాభిరామిరెడ్డి ఈ నేరస్తులను పట్టుకున్నారు.

### ప్రధానితో నంబూద్రిపాద్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 19

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు ప్రధాని లాల్‌బహద్దర్ శాస్త్రిని కలిశారు. వీరి సమావేశములో హోం మంత్రి గుల్జారీలాల్ నందా గూడా పాల్గొన్నారు. నలుబది నిమిషాలసేపు ఈ సమావేశం జరిగింది.

### బొగ్గుగనిలో గ్యాస్ ప్రేలి 45 మంది మృతి

ఇస్తాంబుల్, మార్చి 19

ఉత్తరటర్కీలోని ఒక బొగ్గుగనిలో గ్యాస్ ప్రేలుడువల్ల కనీసం 45 మంది చనిపోయారని భావింపబడుతున్నది.

ఈ ప్రేలుడు భూమికి వెయ్యి అడుగుల లోతున జరిగింది.


## ప్రకటన

వాక్లయింట్స్ మెసర్స్ (1) ఎం. వెంకటరత్నం (2) ఎమ్ శ్రీనివాసరావు (3) ఎమ్ రఘునాథరావుగార్లు హైదరాబాదీ జిల్లా, మల్కాజ్‌గిరి గ్రామం లోహామోలాలిలో సర్వేనెం: 378 లో గల 4 ఎకరముల 35 గుంటల ఖాళీ భూమి మరియు శిథిలమైన ఇంటితో గల తోటను హైదరాబాద్, జాంబాగ్ దారుషఫా నివాసులు శ్రీమతి జీనత్ ఉన్నిసాబేగం వురఫ్ జనీత్ అబ్బాస్ సాహెబ్ మరియు శ్రీమతి హాన్సు జమాన్ వురఫ్ ఖనీజ్ కామిల్ నుండి కొనుటకు నిశ్చయించుకొని కోరబడిన మరియు అడ్వాన్సు పైకం చెల్లించనైనది. కావున పైన పేర్కొన్న ఆస్తిపై ఎవరికయిన వివిధమైన హక్కు అభ్యంతరములు వున్న యెడల అట్టి వాటిని ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపున దిగువ సంతకం చేసిన వారికి అందజేయవలెను గడువు పూర్తయినతరువాత అమ్మకం రిజిష్టరీ పూర్తిచేయబడును. తదుపరి ఎట్టి అభ్యంతరములు వర్తించెడల చెల్లనేరవు.

(సం) ఎమ్. రామమోహన్ రావు
అడ్వొకేట్
నెం. 2842 బూరుగుచెట్టిబజార్,
సికింద్రాబాదు,
14-3-1965



24 వ సంయుక్త వారం

రామదాసు

రీగల్ - హైదరాబాద్

ఆటలు: 1-30, 6-00, 9-30



నేడే చూడండి.

బొబ్బిలియుద్ధం

శా॥ ఎన్.టి.రామారావు, భానుమతి, జమున, ఎస్. వి. రంగారావు.

జగత్ టాకీస్

సైదాబాద్, హైదరాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30



## టెండరు నోటీసు

గవర్నమెంటు డిస్టిలరీస్ కొరకు 1965-66 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ నుదహరింపబడిన పనులు చేయుటకు ప్రతి అయిటమునకు వేరు, వేరు కవరులలో సీలు చేయబడిన టెండర్లు మరియు ఆ అయిటము పేరులను కవరులపై తెలుపుచు జనరల్ మేనేజరు గవర్నమెంటు డిస్టిలరీస్ హైదరాబాదుగారి కార్యాలయమునకు 29వ మార్చి 1965 మూడు గంటల సాయంత్రము వరకు స్వీకరింపబడును. టెండర్లు హాజరైన టెండరు దారుల సమక్షమున అదేరోజు సాయంత్రము 4 గంటలకు తెరువబడును.

ప్రతి అయిటము ఎదుట నుదహరింపబడిన ధరావతును హైదరాబాదు స్టేట్ బ్యాంకులో చెల్లించి సదరు రసీదును ఆ అయిటమునకు సంబంధించిన టెండరుతో జతపరచ వలయును. ధరావతును (i) T. Deposit and Advances (ii) Deposits not bearing intrest, Deposits of Commercial under takings (Govt, Distilleries Narayan guda) అను హెడ్ అకౌంట్ క్రింద చెల్లించవలయును. రసీదులు జతపరచని టెండర్లు చెల్లనేరవు.

అయిటములు:-

1. వాగనులు వచ్చినపుడు రైలు బొగ్గును నాంపల్లి రైల్వేస్టేషన్ నుండి నారాయణ గూడలోని గవర్నమెంటు డిస్టిలరీకు చేరవేయుటకు, రెండుతోట్ల ఎత్తుటకు మరియు దింపుటకు అగు చార్జీలు హమాలి ఖర్చులతో కలిపి ప్రతి మెట్రిక్ టన్నుకు రేటు ఉదహరింప వలెను. చెల్లించవలసిన ధరావతు రూ॥ 1000-00.

2 గవర్నమెంటు పవర్ అల్కహాల్ ఫ్యాక్టరీ బోధను మరియు గవర్నమెంటు డిస్టిలరీస్ శామీర్‌పేట్ నుండి రెక్టిఫైడ్ స్పిరిటును గవర్నమెంటు డిస్టిలరీస్ నారాయణగూడ హైదరాబాదుకు చేరవేయుటకు సమయానుకూలముగా ఎంత మొత్తమునకు ఉత్తర్వులు జారీ చేయగలవో అంత మొత్తమునకు 100 లీటర్లకు, మైలు ఒక్కంటికి ఎంత రేటో తెలుపవలయును. ఆరేటులో ఖాళీ బ్యారెళ్ళు డిస్టిలరీస్ నారాయణ గూడ నుండి తీసికెళ్ళి, పైన తెలుప బడిన ఫ్యాక్టరీలనుండి రెక్టిఫైడ్ స్పిరిటు భర్తీ చేసుకొని. తిరిగి డిస్టిలరీసి నారాయణ గూడలో దింపడము మరియు మోటారు టాక్స్, టోల్ టాక్స్‌లు తదితర మునిసిపాలిటీ మరియు స్థానిక సంస్థల టాక్సులు భర్తీ చేయడము మరియు బ్యారెళ్ళు ఖాళీ చేయడము మొదలగు ఖర్చులన్నియుకూడు కొని యుండవలయును, చెల్లించవలసిన ధరావతు రూ॥ 1000-00.

3. గవర్నమెంటు డిస్టిలరీస్ నారాయణగూడ నుండి బొగ్గు బూడిదను కొని తీసికెళ్లుటకు చెల్లించవలసిన ధరావతు రూ॥ 500-00.

4. గవర్నమెంటు డిస్టిలరీస్ నారాయణ గూడకు రెండు బండ్లు రెండు జతల యెడ్లు, బండిలోకు మనుష్యులను యేర్పాటు చేయుటకు, ప్రతి బండికి, బండి నడపు మనిషికి, జత యెడ్లకు వేరు వేరుగా ప్రతి దినమునకు రేటు నుదహరింపవలయును ఆదివారము మరియు ఫ్యాక్టరీలకు సెలవులున్న దినములలో వారికి యే విధమైన దిన బత్తెములు ఇవ్వబడవు సెలవు దినములలో అనుమతి పొందవలయును. అట్టి రోజులలో నిర్ణయింపబడిన దిన బత్తెములు ఇవ్వబడును. చెల్లించవలసిన ధరావతు రూ॥ 500-00.

5. గవర్నమెంటు డిస్టిలరీ నారాయణగూడనుండి ఇప్పపువ్వు (సారాయి తీసిన) పిప్పిని తీసుకొని వెళ్లుటకు, చెల్లించవలసిన ధరావతు రూ॥ 100-00.

6. గవర్నమెంటు డిస్టిలరీస్ యొక్క కాంటీన్ అక్షన్ (Auction) చేసి నడుపుటకు మరియు ప్రతినెల యొక్కంటికి రూ॥ 10-00 అద్దె ప్రత్యేకముగా ఇవ్వవలసి యుండును. చెల్లించవలసిన ధరావతు రూ॥ 50-00.

7. రైల్వే స్టేషన్ శామీర్‌పేట్ నుండి గవర్నమెంటు డిస్టిలరీస్ శామీర్‌పేట్ చెకిర్యాల్ వరకు బొగ్గు వ్యాగనులు వచ్చినపుడు, బొగ్గును చేర వేయుటకు మెట్రిక్ టన్నుకు ఒక్కంటికి రేటు తెలుపవలయును. తెలిపేరేటు హమాలి మరియు బొగ్గు నెత్తుటకు మరియు దింపుటకగు ఖర్చులతో కలసి యుండ వలయును, చెల్లించవలసిన ధరావతు రూ॥ 500-00.

8. గవర్నమెంటు డిస్టిలరీస్ శామీర్‌పేట్ చెకిర్యాల్ నుండి బొగ్గు బూడిద కొని తీసికొని వెళ్లుటకు చెల్లించవలసిన ధరావతు రూ॥ 500-00.

తదితర వివరములు మరియు విషయములు గవర్నమెంటు డిస్టిలరీస్ హైదరాబాదు జనరల్ మేనేజర్ కార్యాలయమునుండి పనిచేయు వేళలయందు తెలసికొన వచ్చును.

తక్కువ టెండరు లేక మరియు ఏ టెండరుగాని ఒప్పుకొనవలసిన బాధ్యత గాని, సదరు టెండరును లేక టెండర్లనుగాని ఒప్పుకొనక పోవడానికిగల కారణములను తెలుప వలసిన బాధ్యతగాని జనరల్ మేనేజర్ పై నుండనేరదు.

(ఆర్. బర్మ అప్పలస్వామి)
జనరల్ మేనేజర్
గవర్నమెంటు డిస్టిలరీస్ హైదరాబాద్



నేడే చూడండి! నేడే చూడండి!

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — రామా వరంగల్

నేడు, రేపు 4 ఆటలు : 10-00, 2-00, 5-45, 9-30.



## యాత్రికులకు శుభవార్త

1965 మార్చి 21 వ తేదీనుంచి నాగార్జునసాగర్‌కు యాత్రా పర్యటనను తిరిగి నిర్వహించడానికి నిర్ణయించబడినది

హైదరాబాదు నుంచి నాగార్జున-సాగర్

(ప్రపంచంలోని అత్యున్నతమైన అద్భుతశిల్ప అనకట్ట)

మరియు

నాగార్జునకొండ (బౌద్ధశిథిలావశేషాలు) లకు ఆదివారం రోజు యాత్రికులను తీసుకెళ్లడానికి డీలక్స్ బస్సులో ఒక రోజు పర్యటన ఏర్పాటు చేయబడినది.

టికెట్టు:- రూ. 14/- లు మాత్రమే.

(మధ్యాహ్న భోజనం, టీతో సహా.)

ముందుగానే మీ టికెట్టును రిజర్వుచేసుకోండి.

రిజర్వేషన్, ఇతర వివరాలకు :-

హైదరాబాదు, సమాచార పౌర సంబంధశాఖ లోని రాష్ట్ర యాత్రా కేంద్రాన్ని సంప్రదించండి.

ఫోన్ నెం: 48281, 48282.

టి. రామచంద్రారావు,
డైరెక్టరు,
సమాచార పౌర సంబంధశాఖ.



ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

1956 కంపెనీల చట్టం 257 (1-A) సెక్షన్‌కు సంబంధించిన

## ప్రకటన

కంపెనీ రాబోవు వార్షిక సర్వసభ్య సమావేశము 30-3-1965 ఉ॥ 11-0 గం॥ జరుపబడి దిగువ తీర్మానమును పరిశీలించుటకు కంపెనీ సభ్యుని ఉద్దేశ్యం నిరూపించే నోటీసు కంపెనీకి చేరినది :-

"మామూలు ప్రకారం రిటైరయిన డైరెక్టర్ల ఖాళీలలో నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డులో బోధన్ డాక్టర్ కె.వి.రెడ్డి ఎమ్. ఎల్. ఎ. గారిని డైరెక్టరుగా నియమించినట్లు ఇందుమూలమున తీర్మానించనైనది.

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్; తరపున
కె. ఎస్. రావు
సెక్రెటరీ అండ్ చీఫ్ అకౌంటెంట్.

హైదరాబాద్ - (ఆం. ప్ర.)
తేది: 18-3-1965



ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్

(1956, కంపెనీల చట్టం 190 (2) సెక్షన్‌కు సంబంధించి)

## ప్రకటన

కంపెనీ రాబోవు వార్షిక సర్వసభ్య సమావేశము 30-3-1965 ఉ॥ 11-0 గం॥ జరుపబడి దిగువ తీర్మానమును పరిశీలించుటకు ఇద్దరు కంపెనీ సభ్యుల ఉద్దేశ్యాల నిరూపించే ప్రకటనలు కంపెనీకి చేరినవి :-

"శ్రీ శ్రీనివాస కుక్‌చేడ్ మలాని 65 సం॥ వయస్సు నిండి మామూలు ప్రకారం రిటైరవ న్నవారు తిరిగి కంపెనీకి డైరెక్టరుగా నియమించినట్లు మరియు 1956 కంపెనీలచట్టం 280 సెక్షన్ క్రింది నిర్దిష్టమైన డైరెక్టర్లకు వయఃపరిమితి వీరికి వర్తించదని ప్రత్యేకించి తీర్మానించనైనది."

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
కె. కెస్. రావు
సెక్రెటరీ అండ్ చీఫ్ అకౌంటెంట్.

హైదరాబాద్ - (ఆం. ప్ర.)
తేది: 18-3-1965



నేడే చూడండి!

మూఢబి విడుదల్లు

పాండవ వనవాసము

దర్శకత్వం కె.రామేశ్వరరావు. సంగీతం A.S.R.ఆంజనేయులు

సాగర్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు:

—వాణి పిక్చర్స్.


Edited Printed and Published by N. Narotham Reddy M. A. for he Golkonda Publication's Ltd at Glkonda Printing Press. Hyderabad (A P.)